## పెట్రోలియం రిజర్వుల్లోకి ఎంఇఐఎల్ ప్రవేశం

మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) కొత్తగా వ్యూహాత్మక పెట్రోలియం రిజర్వు (ఎస్‌పిఆర్)లోకి ప్రవేశించింది. ప్రయివేటు రంగంలోని ఓ కంపెనీ ఈ రంగంలో ప్రవేశించడం, భారీగా పెట్టుబడులు పెట్టడం ఇదే తొలిసారి అని తెలుస్తోంది. కర్నాటకలోని పాదుర్‌లో రూ.5,700 కోట్ల వ్యయంతో ఎస్‌పిఆర్ యూనిట్‌ను నిర్మించనున్నట్లు వెల్లడించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 2.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఎస్‌పిఆర్‌ను నిర్మించాలని నిర్దేశించుకుంది. ఇది భారతదేశం అత్యవసర ముడి చమురు నిల్వలకు గణనీయంగా దోహదపడుతుందని ఆ వర్గాలు భావిస్తున్నాయి. దేశంలో ప్రస్తుతం విశాఖపట్నం, మంగళూరు, పడూర్‌లో ఎస్‌పిఆర్‌లు ఉన్నాయి.


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





## భారత్‌కు గుడ్‌న్యూస్.. టారిఫ్‌పై డొనాల్డ్ ట్రంప్ యూటర్న్?!

- 50శాతం టారిఫ్‌లో 25 శాతం పెనాల్టీ టారిఫ్‌ను రద్దు చేయనున్నట్లు సమాచారం
- ఆ పెనాల్టీ టారిఫ్ విషయంలో భారత్-అమెరికా మధ్య చర్చలు
- 25 శాతం పెనాల్టీ సుంకానికి భౌగోళిక రాజకీయ పరిస్థితులు కారణం

3



## ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది

- సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు.. ఓటు దొంగలను రక్షిస్తున్న సీఈసీ జ్ఞానేశ్ కుమార్
- పద్ధతి ప్రకారం ఎవరో లక్షలాది ఓట్లు తొలగిస్తున్నారు
- కర్ణాటక సీఐడీ కోరినా ఈసీ సమాచారం ఇవ్వలేదు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు

# ఎడ్యుకేషన్, టెక్నాలజీ రంగాల్లో సహకారం

- బ్రిటిష్ హైకమిషనర్‌తో సీఎం రేవంత్ భేటీ... చర్చించిన అంశాలివే
- యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు ఇచ్చేందుకు లిండీ కామెరాన్ అంగీకారం
- యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలి
- తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు వివరించిన సీఎం రేవంత్



హైదరాబాద్

భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు ఇచ్చేందుకు లిండీ కామెరాన్ అంగీక రించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిష నర్ వివరించారు. యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు సీఎం రేవంత్ వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రెనింగ్ అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి డిప్యూటీ హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్ పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హాజరయ్యారు.



## నేపాల్‌లో శాంతి స్థాపనకు అండగా ఉంటాం

- సుశీలా కార్కీకి మోదీ హామీ.. ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుంది

3

- సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగింది
- నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం

# కృత్రిమ మేధలో రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- సదస్సులో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, చిత్రంలో సదస్సు కో చైర్ రోహన్, మంత్రి శ్రీధర్‌బాబు
- డిజైన్ అనేది కేవలం అందానికి కాకుండా సామాజిక మార్పునకు ఆయుధం కావాలి
- నగరాన్ని ప్రపంచ డిజైన్ క్యాపిటల్‌గా మార్చడానికి కలిసి పనిచేద్దామని పిలుపు
- ఏదైనా యాప్ యూజర్ ఫ్రెండ్లీగా ఉంటేనే విజయవంతం అవుతుంది




మాదాపూర్

కృత్రిమ మేధ (ఏఐ)లో తెలంగాణను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దాలనే పట్టుదలతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో యూఎంవో డిజైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'యూఎక్స్ఇండియా 25' పేరిట ఏర్పాటు చేసిన మూడు రోజుల సదస్సును ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి భట్టి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజైన్ అనేది కేవలం అందానికి కాకుండా - మిగతా2లో

# ఉక్కపోత.. కుండపోత



- జలమయమైన హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్- మహవీర్ ఆస్పత్రి రహదారి
- ఉదయం నుంచి సాయంత్రం వరకు భానుడి ప్రతాపం
- సాయంత్రం 4 తర్వాత భారీ వర్షం
- హైదరాబాద్‌లో భారీ ట్రాఫిక్‌జామ్.. నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు

హైదరాబాద్

భాగ్యనగరంలో ఒకేరోజు మిశ్రమ వాతావరణం కనిపించింది. ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు భానుడు ప్రతాపం చూపగా.... ఆ తర్వాత ఒకేసారి ఆకాశం మేఘావృతమై వరుణ దేవుడు విశ్వరూపం ప్రదర్శించాడు. భారీ వర్షానికి హైదరాబాద్ అతలాకుతలమైంది. గురువారం గంటన్నర పాటు కురిసిన కుండపోత వర్షానికి నగర జీవనం కకావికల మైంది. ఆకాశానికి చిల్లు పడినట్లు వర్షం పడింది. అత్యధికంగా పాతబస్తీ బహదూర్‌పురాలోని జూపార్క్ వద్ద 8.6 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ప్రధాన రహదారులు చెరువులను తలపించగా లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. బస్తీల్లోని నివాసాల్లో వరద నీరు వచ్చి చేరింది. - మిగతా2లో

## ఒకేసారి 404 కేసుల విచారణా?



### ఆర్టీఐ కమిషన్ తీరును తప్పుబట్టిన హైకోర్టు

హైదరాబాద్

ఒకేసారి 404 కేసులు ఎలా విచారణ చేస్తారని.. ఏఏ కేసులు విచారణ చేస్తున్నారో తెలియజేయాలి కదా అని సమాచార హక్కు కమిషన్ తీరును హైకోర్టు తప్పుబట్టింది. పజా సంబంధాల అధికారులు, మొదటి అప్పిలేట్ అధికారులు తగిన సమాచారం ఇవ్వకపోవడంతో శ్యామ్ అనే వ్యక్తి రాష్ట్ర సమాచార కమిషన్‌లో సెకండ్ అప్పీల్ దాఖలు చేశారు. ఇలా 404 కేసులు వేశారు. - మిగతా2లో



## రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నిరాధారం.. అవాస్తవం

- రాహుల్ ఆరోపణలపై ఈసీ రియాక్షన్.. పటాకులే పేలాయంటూ సెటైర్లు
- సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటునూ తొలగించడం లేదు
- "ఎన్నికల నిర్వహణ కోసం ఈసీ నిష్పక్షపాతంగా పనిచేస్తోంది

3

# త్రిముఖ పోరులో గెలుపు ఎవరిది

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ లో తీన్మార్ వార్ లోడింగ్ అవుతోంది. బైపోల్ చుట్టూ క్రమంగా మ్యాటర్ వేడెక్కుతోంది. డిసెంబర్ లోగా ఎన్నిక జరగాల్సి ఉండడంతో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అలర్ట్ అవుతున్నాయి. క్యాడర్ ను రెడీ చేస్తున్నాయి. రివ్యూలతో స్పీడ్ పెంచేస్తున్నాయ్. మాగంటి మరణంతో వస్తున్న ఈ బైపోల్ పొలిటికల్ గా ఉత్కంఠ పెంచుతోంది. గతంలో మునుగోడు బైపోల్ కు ఏమాత్రం తగ్గకుండా పొలిటిక్స్‌లోడ్ అవుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ ఎస్, బీజేపీకి ప్రతిష్టాత్మకం. జూబ్లీహిల్స్ బైపోల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ 3 పార్టీలతు చాలా ప్రతిష్ఠాత్మకంగా మారిపో యింది. ప్రజల్లో పట్టు పెరిగిందని నిరూపించుకోవడం కాంగ్రెస్ కు ముఖ్యం. మొన్న కంటోన్మెంట్ పోయింది.. ఇప్పుడు జూబ్లీహిల్స్ కూడా పోతే పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిపోతుందన్న భయం బీఆర్ఎస్ ది. ఇక్కడ గెలవకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన వైబ్రేషన్ కంటిన్యూ చేయడం కష్టమని బీజేపీ అనుకుంటోంది. పైగా వచ్చేది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్స్. గ్రేటర్ పరిధిలో బీజేపీ క్రమంగా పుంజుకుంటోంది. ఇక్కడ గెలుపు ఆ పార్టీకే కాదు.. మిగితా పార్టీలకూ చాలా కీలకం. అందుకే జూబ్లీహిల్స్ లో పొలిటికల్ గేమ్ షురూ కాబోతోంది. దసరా తర్వాత రిలీజ్. జూబ్లీహిల్స్ బస్తీలన్నీ మార్మోగిపోవాల్సిందంతే. ముఖ్యమైన లీడర్లంతా జూబ్లీహిల్స్ లోనే మకాం వేసేలా స్కెచ్చులు రెడీ అవుతున్నాయ్. సో ఎప్పుడూ లేనంత పొలిటికల్ హీట్ ఖాయమైపోయింది. మరి జూబ్లీహిల్స్ జనం పల్స్ ఎటువైపు? జూబ్లీహిల్స్ బైపోల్ గెలుపు కోసం ఏ పార్టీ వ్యూహం ఎలా ఉంది? ఏ పార్టీకి గెలుపు అవకాశాలు ఎక్కువున్నాయ్? ఇప్పుడు వన్ బై వన్ డీ కోడ్ చేద్దాం. అసలు బలమైన అభ్యర్థుల వేట ముగిసిందా? బస్తీమే సవాల్ అంటారా? ముఖ్యమైన లీడర్లంతా జూబ్లీహిల్స్ ప్రచారంలో దిగాల్సిం దేనా? అంటే అవునన్న సమాధానమే వస్తోంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పొలిటికల్ స్కెచ్ లు ఎలా ఉన్నాయ్? గతంలో కంటోన్మెంట్ బైపోల్ లో బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు గెలిచి సత్తా చాటింది. అక్కడ శ్రీగణేష్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు కూడా సేమ్ సిచ్యువేషన్. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ గెలిచిన స్థానం. మాగంటి గోపీనాథ్ మరణంతో బైపోల్ వస్తోంది. మరి అక్కడ కూడా పాగా వేసేలా కథ మార్చాలనుకుంటోంది. నిజానికి బైపోల్స్ లో సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే ఎడ్జ్ ఉంటుంది. ఆ అనుకూలతను పార్టీ విజయం దిశగా మలచుకోవాలనుకుం టోంది. డివిజన్ల ఇన్‌ఛార్జిల మీటింగ్‌లో దిశానిర్దేశం. జూబ్లీహిల్స్ బైపోల్ కోసం ముగ్గురు మంత్రులు, అన్ని కార్పొరేషన్ల ఛైర్మన్లను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. తుమ్మల, పొన్నం, వివేక్ ముగ్గురు మంత్రులకు ప్రచార వ్యూహాలు, నియోజకవర్గంలో గెలుపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ బైపోల్ కోసం సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌లు రివ్యూ చేశారు. కీలక ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల ఇన్‌ఛార్జిలతో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనే విషయం పార్టీ అధిష్టానం



చూసుకుంటుందని, అయితే పార్టీ గెలుపుకోసం పనిచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పోలింగ్ బూత్ ల వారీగా ప్రచార ప్రణాళికలను రెడీ చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలన్నారు. సో కాంగ్రెస్ నుంచి ముగ్గురు నలుగురి పేర్లు వినిపిస్తున్నా నవీన్ యాదవ్ వైపే మొగ్గు చూపుతున్నట్లుగా తెలిసింది. ప్రజల్లో సానుకూలత నిరూపించుకునే టైం. తెలంగాణ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తమ పాలనపై ప్రజల్లో సానుకూలత ఉందని నిరూపించుకోవడానికి జూబ్లీహిల్స్ బైపోల్ గెలుపు చాలా కీలకం. తాము ఈ 20 నెలల్లో చేసిన కార్యక్రమాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్న సంకేతాలు రుజువు చేసుకోవాలంటే ఇక్కడ విక్టరీ ఇంపార్టెంట్ గా మారింది. దీంతో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేయవచ్చని భావిస్తోంది హస్తం పార్టీ. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోయింది. దీంతో బైపోల్స్ లో పట్టు సాధించి గ్రేటర్ పోల్స్ లో సత్తా చాటాలనుకుంటోంది. ప్రతి డివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ల ఛైర్మన్‌లను నియమించారు. పైగా ముగ్గురు మంత్రులు పొన్నం, తుమ్మల, వివేక్‌లతో సమన్వయం చేసుకోవడం, రెగ్యులర్ గా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సీఎం సూచించారు. ఇన్‌ఛార్జుల నుంచి వివరాలు అడిగిన సీఎం. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించిన ఇన్‌ఛార్జులను సీఎం రేవంత్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో ఏమైనా లోపాలుంటే మార్పులు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని పేదల్లో చాలా మందికి వైట్ రేషన్ కార్డులు కూడా ఇచ్చేశారు. పెండింగ్ రేషన్ కార్డుల్ని కూడా త్వరలో క్లియర్ చేసేలా చూసుకుంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.

అటు బీఆర్ఎస్ కు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపు ఇంపార్టెంట్ గా మారింది. నిజానికి సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎవరైనా చనిపోతే వారి కుటుంబ సభ్యుల్నే ఏకగ్రీవం చేసే సంప్రదాయం గతంలో ఉండేది. కానీ కేసీఆర్ వచ్చాక.. అలాంటి సంప్రదాయానికి చెక్ పెట్టారు. గతంలో అభ్యర్థిని పెట్టారు. దీంతో ఇప్పుడు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోయినా.. మిగితా పార్టీలు పోటీ పెడుతున్నాయి. తాజాగా జూబ్లీహిల్స్ లో అభ్యర్థిని బీఆర్ఎస్ ప్రకటిం చకపో యినా మాగంటి గోపీనాథ్ భార్య పేరునే పరిశీలిస్తున్నారం టున్నారు. మాగంటి కుమార్తెలు నియోజకవర్గంలో ఇప్పటికే అందరినీ కలుస్తున్నారు. ఇప్పటికే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, కంటోన్మెట్ ఉప ఎన్నికలో సిట్టింగ్ స్థానాన్ని చేజార్చుకోవడం, లోక్‌సభ ఎన్నికల్లో ఖాతా తెరవకపోవడం బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారింది. మరోవైపు ఇటీవల కవిత సస్పెన్షన్ వ్యవహారం కూడా తీవ్ర దుమారం రేపింది. బీఆర్ఎస్ లో అవినీతి వ్యవహారాలపై ఆమె మాట్లాడడంతో పార్టీ ప్రతిష్ఠ మసకబారుతున్న పరిస్థితి. ఈ క్రమంలోనే వస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచి సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం గులాబీ పార్టీకి చాలా కీలకంగా మారింది. కొన్ని సర్వేల్లో తమకే అనుకూలంగా రిజల్ట్ వస్తోందని ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ ప్రచారాలు చేసుకుంటోంది. జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా బీజేపీ అడుగులు. ఇక బీజేపీ కూడా జూబ్లీహిల్స్ లో గెలవాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు సాధించడం ఆ పార్టీకి కొత్త జోష్ తెచ్చింది. ఈ ఊపును కొనసాగించడం కమలం పార్టీ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవలే తెలంగాణ బీజేపీ అధ్యక్ష పగ్గాలు చేపట్టిన ఎన్ రామచందర్‌రావుకు ఈ ఎన్నికలు తొలి సవాల్ గా మారబోతున్నాయి. పార్టీ అభ్యర్థి విజయంతో విక్టరీ షురూ చేయాలన్న టార్గెట్ తో ఉన్నారు. అయితే అభ్యర్థి ఎంపిక విషయంలో, ప్రచార సన్నాహక సమావేశాల్లో పార్టీ కాస్త స్లోడౌన్ అయినట్లుగా కనిపిస్తోంది

## ఉక్కపోత.. కుండపోత

-మొదటిపేజీ తరువాయి

వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. సాయంత్రం వేళ విద్యాసంస్థలు వదలడంతో విద్యార్థులు, డ్యూటీలు ముగించుకొని ఇంటి దారి పట్టిన ఉద్యోగులు ట్రాఫిక్‌లో గంటల కొద్దీ నరక యాతన పడ్డారు. వరద ఉధృతికి రోడ్లపై అడుగు పెడితే కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో రోడ్ల పక్కన నిలిపిన ఆటోలు, ద్విచక్ర వాహనాలు వరదలో కొట్టుకొని పోయాయి. జీహెచ్ఎంసీ, జలమండలి, పోలీసు, హైడ్రా బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.

**నాలుగు దిక్కులా చక్ర బంధం**

భారీ వర్షానికి హైదరాబాద్ నలుదిక్కులా చక్రబంధంగా ట్రాఫిక్ స్తంభించి పోయింది. నాంపల్లి నుంచి మాసాబ్‌ట్యాంక్, లక్డీకాపూల్ నుంచి ఖైరతాబాద్, సోమాజిగూడ నుంచి మియాపూర్, సచివాలయం నుంచి ట్యాంక్‌బండ్, బేగంపేట నుంచి సికింద్రాబాద్, మెహిదీపట్నం నుంచి రాయదుర్గం, చాంద్రాయణ గుట్ట నుంచి మలక్‌పేట, ఎల్‌బీనగర్ నుంచి ఉప్పల్ తదితర మార్గాల్లో కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ జామ్ అయింది. గంటల కొద్దీ వాహనదారులు నరకయాతన పడ్డారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి పొన్నం**

మూడు రోజుల్లో పడాల్సిన వర్షం 30 నిమిషాల్లోనే కుంభవృష్టిగా కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటకు రావద్దని చెప్పారు. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి వరద నీరు చేరుతున్న ప్రాంతాల్లో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.

## కృత్రిమ మేధలో రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

-మొదటిపేజీ తరువాయి

సామాజిక మార్పునకు ఆయుధం కావాలని అభిప్రాయపడ్డారు. నగరాన్ని ప్రపంచ డిజైన్ క్యాపిటల్‌గా మార్చడానికి కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఏదైనా యాప్ యూజర్ ఫ్రెండ్లీగా ఉంటేనే విజయవంతం అవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సులభంగా ఉపయోగించుకునేలా ప్రాంతీయ భాషల్లోనూ యాప్‌లను రూపొందించాలని సూచించారు. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. నగరాన్ని గ్లోబల్ డిజైన్ హబ్‌గా మార్చాలనే సంకల్పంతో త్వరలోనే 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ డిజైన్'ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ లాంటి సంస్థల ద్వారా తెలంగాణను ఇన్నోవేషన్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయబోతున్న 'ఏఐ ఇన్నోవేషన్ హబ్'లో డిజైనింగ్‌కు పెద్దపీట వేయనున్నట్లు చెప్పారు. యూజర్ ఫ్రెండ్లీగా ఉన్నప్పుడే యాప్ లేదా వెబ్‌సైట్ మనుగడ సాధ్యమని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ఏఐ లాంటి సాంకేతికతలతో ఎదురయ్యే సవాళ్లను అవకాశాలుగా చూడాలని సూచించారు. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే అంకుర సంస్థలను సర్కారు ప్రోత్సహిస్తుందని తెలిపారు. యూఎంవో డిజైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కళాధర్ బాపు, సదస్సు కో ఛైర్ రోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకేసారి 404 కేసుల విచారణా?

-మొదటిపేజీ తరువాయి

వీటిలో వాదనలు సమర్పించేందుకు రావాలంటూ శ్యామ్‌కు కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఇన్ని కేసుల విచారణ ఒకే రోజు చేపట్టడాన్ని సవాల్ చేస్తూ అతను హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ టి.మాధవీదేవి గురువారం విచారణ చేపట్టారు. కమిషన్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 17 వేల కేసుల పెండింగ్ భారాన్ని తగ్గించేందుకు కమిషన్ చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే ఎక్కువ అప్పీళ్లు వేసిన పిటిషనర్‌కు నోటీసులు జారీ చేసిందన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఒకేసారి ఇన్ని కేసుల్లో పిటిషనర్ ఎలా వాదనలు వినిపిస్తారని ప్రశ్నించారు. నోటీసులను కొట్టివేస్తూ.. పూర్తి వివరాలతో మరోసారి జారీ చేయాలని కమిషన్‌ను ఆదేశించారు.

## కవితతో భేటీ నేరమేనా

హైదరాబాద్

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత వ్యవహారం బీఆర్ఎస్ నేతల్లో ఆందోళన కలిగిస్తోందన్న చర్చ జరుగుతోంది. తండ్రి కేసీఆర్కు రాసిన లేఖ లీక్..తర్వాత పరిణామాలతో కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో ఇక సొంతంగా రాజకీయం చేయాలని కవిత భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే ఆమె జాగృతి పేరుతో యాక్టివిటీని స్పీడప్ చేసేందుకు ప్లాన్చేసుకుంటున్నారు.త్వరలోనే తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా మార్చి..వచ్చే ఎన్నికల నాటికి గ్రౌండ్లోకి దిగాలని కవిత భావిస్తున్నట్లు ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్తో పాటు ఇతర పార్టీల నేతలను, తెలంగాణ ఉద్యమంలో పని చేసిన పరువురు ప్రముఖులను జాగృతిలోకి ఆహ్వానిస్తున్నారట కవిత. అయితే కవిత ఆహ్వానానికి పెద్దగా స్పందన రావడం లేదని తెలుస్తోంది. కవితను ఎవరు ఏ పనిమీద కలిసినా వాళ్లు తెలంగాణ జాగృతిలో చేరిపోయేందుకే కవితను కలిశారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఏదైనా కార్యక్రమానికి ఇన్వైట్ చేయడానికైనా..లేదా ఏదో అంశం మీద చర్చించడానికి అయినా సరే కవితను కలిస్తే చాలు.

# తీన్మార్ పార్టీకి స్పేస్ ఉందా

హైదరాబాద్ : ఇప్పట్లో తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల మినహా చెప్పుకునే స్థాయిలో ఎలక్షన్స్ లేవు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో కొత్త రాజకీయ పార్టీల ఏర్పాటు అనేది దాదాపు కష్టమనే చెప్పాలి. కానీ తెలంగాణలో ఇప్పుడు ఎన్నికలకు ముందు ఉన్నట్టుగా వాతావరణం ఉంది. పైగా నాయకులు పోటా పోటీగా రాజకీయ పార్టీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ అయిన కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేస్తారని వార్తలు వచ్చాయి. అయితే ఇంతవరకు ఆ పార్టీ విషయంలో క్లారిటీ రాలేదు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన తీన్మార్ మల్లన్న కొత్త రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేస్తానని కొంతకాలంగా అంటున్నారు. చివరికి ఆ మాట నిలబెట్టుకున్నారు.కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా గెలిచిన ఆయన కొంతకాలంగా పార్టీ వ్యవహార శైలి పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కుల గణన విషయంలో అధికార పార్టీని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఓ సామాజిక వర్గాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆయన వ్యవహార శైలి పట్ల ఆగ్రహం గా ఉన్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సస్పెండ్ చేసింది. పార్టీ నుంచి బయటికి వచ్చిన తర్వాత తీన్మార్ మల్లన్న అనేక రకాలుగా తన రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ప్రయత్నాలు చేశారు. చివరికి రాజకీయ పార్టీని ప్రకటించారు. దానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీగా పేరు పెట్టారు. బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా తన పార్టీ ఉంటుందని తీన్మార్ మల్లన్న ప్రకటించారు. భారీగా వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి తాజ్ బంజారా హోటల్లో తన పార్టీ పేరును ప్రకటించారు తీన్మార్ మల్లన్న.తీన్మార్ మల్లన్న రాజకీయ పార్టీ పెట్టడం ఆశ్చర్యం కాకపోయినప్పటికీ.. ఆయన ఎంతవరకు ఈ పార్టీని నడపగలుగుతారు.. ఎంతవరకు నిలబడగలుగుతారు అనేది ఇక్కడ ప్రధాన ప్రశ్న. ఎందుకంటే తీన్మార్ మల్లన్న రాజకీయ ప్రయాణం స్థిరంగా లేదు. మొదట్లో ఆయన బిజెపిలో చేరారు. ఆ తర్వాత కొద్ది రోజులకే బయటికి వచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అందులో కూడా ఇమడ లేకపోయారు. బిజెపిలో చేరే ముందు ఆయన మీద కేసులు ఉండేవి. బిజెపిలో చేరిన తర్వాత బయటికి రాగలిగారు. అలాగని బిజెపిలో కూడా ఆయన స్థిరంగా ఉండలేకపో యారు. కొంతకాలానికే మళ్లీ కాంగ్రెస్లోకి వెళ్లిపోయారు. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ఆయన తన నిరసన స్వరాన్ని వినిపించడం మొదలుపెట్టారు. ఇలా రెండు ప్రధాన పార్టీల నుంచి త్వరగా నే బయటికి వచ్చిన ఆయన కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడం ఒక రకంగా సంచలనమే అయినప్పటికీ.. దానిని ఎంతవరకు నిలుపుకుంటారనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్న.



# భారత్‌కు గుడ్‌న్యూస్.. టారిఫ్‌పై డొనాల్డ్ ట్రంప్ యూటర్న్?!

న్యూఢిల్లీ

భారత్‌పై 50శాతం టారిఫ్ విధింపు విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. నవంబర్ 30 తర్వాత భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే వస్తువులపై అందుబాటులోకి రానున్న 50శాతం టారిఫ్‌లో 25 శాతం పెనాల్టీ టారిఫ్‌ను రద్దు చేయనున్నట్లు సమాచారం రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తుందని.. ఫలితంగా ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం కొనసాగుతోందంటూ భారత్‌పై ట్రంప్ టారిఫ్‌తో పాటు పెనాల్టీ టారిఫ్ 25శాతం విధించారు. ఆ పెనాల్టీ టారిఫ్ విషయంలో భారత్-అమెరికా మధ్య చర్చలు జరుగుతున్నాయని, ఆ చర్చలు సఫలమై.. పెనాల్టీ టారిఫ్‌ను తొలగించే అవకాశం ఉందంటూ కేంద్ర చీఫ్ ఎకనమిక్స్ అడ్వైజర్ (సీఈఏ)వీ అనంత నాగేశ్వరన్ కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం కోల్‌కతా మర్చంట్స్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎంసీసీఐ)సమావేశంలో వీ. అనంత నాగేశ్వరన్ మాట్లాడారు. మనదేశం నుంచి ఎగుమతయ్యే పలు ఉత్పత్తులపై 25శాతం ప్రతీకార సుంకం చెల్లించడంతో పాటు పెనాల్టీ కింద మరో 25శాతం.. మొత్తంగా 50శాతం టారిఫ్ చెల్లించేందుకు సిద్ధపడ్డాం. కానీ ఇకపై మనకు ఆ అవసరం ఉండదనీ నేను భావిస్తున్నాను. 25 శాతం పెనాల్టీ సుంకానికి భౌగోళిక రాజకీయ పరిస్థితులు కారణం. కానీ గత రెండు వారాలలో జరిగిన పరిణామాలను పరిగణనలోకి తీసుకుంటే నవంబర్ 30 తర్వాత 25శాతం జరిమానా సుంకం ఉండదని నేను నమ్ముతున్నాను. రాబోయే




రెండు నెలల్లో ప్రతీకార సుంకంతో పాటు జరిమానా పరస్పర సుంకాలపై పరిష్కారం లభిస్తోందన్నారు. ఈ వ్యాఖ్యలతో భారత్‌పై టారిఫ్‌ల విషయంలో ట్రంప్ యూటర్న్ తీసుకునే అవకాశం ఉందంటూ ఆర్థిక నిపుణుల అంచనా. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 1977లో రూపొందించిన ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్స్ పవర్ యాక్ట్ (ఐఈఈపీఏ) చట్టాన్ని ప్రస్తావిస్తూ, విదేశీ అత్యవసర పరిస్థితుల సమయంలో ఆర్థిక నియంత్రణలు, శిక్షలు విధించేందుకు ఈ చట్టాన్ని ఉపయోగించారు. ఈ చట్టం ఆధారంగా మనదేశంపై మొదట 25శాతం టారిఫ్‌లు విధించగా, ఇప్పుడు వాటిని 50శాతానికి పెంచారు.

**భారత్, మోదీతో మంచి స్నేహం ఉంది: ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు**

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న కారణంగా భారత్‌పై అదనపు సుంకాలు విధిస్తున్న ట్రంప్ తాజాగా మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బ్రిటన్ పర్యటనలో ఉన్న ఆయన.. భారత్‌తో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. మోదీతోనూ మంచి స్నేహం ఉందన్నారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో ద్వైపాక్షిక సమావేశం అనంతరం మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు.

"భారత్‌తో మంచి సంబంధాలు ఉన్నాయి. ప్రధాని మోదీ నాకు సన్నిహితుడు. ఇటీవలే ఆయనతో మాట్లాడి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశా. మా ఇద్దరి మధ్య చాలా మంచి స్నేహం ఉంది. ఆయన కూడా ఓ అందమైన ప్రకటన చేశారు. అయినప్పటికీ వాళ్లపై ఆంక్షలు విధించా. చైనా ఇప్పుడు భారీ స్థాయిలో అమెరికాకు సుంకాలు చెల్లిస్తోంది. మరిన్ని వేయడానికి సిద్ధంగా ఉన్నా. చమురు కొనుగోలు ఆపివేస్తేనే రష్యా దిగివస్తుంది" అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.

**బ్రిటన్ రాజు అతిథిగా ట్రంప్**

**ఆ స్థావరాన్ని స్వాధీనం చేసుకుంటాం..**

అఫ్గానిస్థాన్‌లోని బగ్రామ్ ఎయిర్‌బేస్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అనుకుంటున్నట్లు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. చైనా అణ్వాయుధ ఉత్పత్తి కేంద్రాల నుంచి కేవలం గంట వ్యవధిలో వెళ్లవచ్చని అన్నారు. మునుపటి అధ్యక్షుడు జో బైడెన్ ఎటువంటి ప్రయోజనం లేకుండా ఆ వైమానిక స్థావరాన్ని విడిచిపెట్టారని ఆరోపించారు. చైనా భవిష్యత్తులో ఈ వైమానిక స్థావరంలో తిష్ట వేసే అవకాశం ఉందని అమెరికా అనుమానిస్తోంది. ఈ క్రమంలోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది


లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందంటూ ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. అంతేకాదు.. అక్రమంగా తొలగించిన ఓటర్ల జాబితాలోని వ్యక్తులను మీడియా ముందుంచారు రాహుల్ గాంధీ. ఇదే అంశంపై గురువారం మీడియాతో మాట్లాడిన రాహుల్.. ఇది కేవలం ఓట్ల జాబితా సమస్య కాదని, లక్షలాది మంది ఓటర్ల హక్కులపై జరుగుతున్న కుట్రగా అభివర్ణించారు. ఎన్నికల ప్రక్రియలో తేడాలు, అక్రమాలు సరిచేయాల్సిన సమయం వచ్చిందని, ఈ చీకటి రాజకీయం గురించి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.

**కర్ణాటకలో ఓట్ల తొలగింపు..**

కర్ణాటకలోని ఆలంద్ నియోజకవర్గంలో 6,000 ఓట్లను నకిలీ లాగిన్‌ల ద్వారా తొలగించారు. ఈ ప్రక్రియలో సాఫ్ట్‌వేర్‌ను దుండగులు హైజాక్ చేశారు. నకిలీ అప్లికేషన్‌లు, తప్పుడు ఫోన్ నంబర్లు ఉపయోగించి ఓట్ల తొలగింపునకు అప్లై చేశారని రాహుల్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే అవకాశం ఉన్న బూత్‌లను లక్ష్యంగా చేసుకుని ఈ ఓట్ల తొలగింపు జరిగిందని రాహుల్ గాంధీ అన్నారు. ఈ చర్యలు తమ పార్టీని బలహీనపరచడానికి జరిగాయని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాదు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అలాంటి ప్రజాస్వామ్య విధ్వంసకులను రక్షిస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు.

**ఓట్ల మోసంపై రాహుల్ గాంధీ ఆధారాలు..**

రాహుల్ గాంధీ కర్ణాటకలో ఓట్ల మోసం జరిగిందని ఆరోపిస్తూ కొన్ని ఆధారాలు చూపించారు. కాంగ్రెస్ ఆధిక్యంలో ఉన్న బూత్‌లలో ఈ మోసం జరిగిందని, గోదాబాయ్ పేరుతో ఫేక్ లాగిన్ ఉపయోగించి 12 ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని ఆయన తెలిపారు. ఓట్ల తొలగింపు కోసం ఆటోమేటెడ్




ప్రోగ్రామ్ ఉపయోగించారని, ప్రతి బూత్‌లో మొదటి ఓటరును దరఖాస్తుదారుగా చూపేలా చేశారని వెల్లడించారు. ఎక్కువ ఓట్లు తొలగించిన టాప్ 10 బూత్‌లన్నీ కాంగ్రెస్ పార్టీ బలమైన ప్రాంతాల్లో ఉన్న చోటనే జరిగాయని రాహుల్ తెలిపారు.

ఫిర్యాదు చేసినా..

మహారాష్ట్ర, కర్ణాటక, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పెద్దఎత్తున ఓటర్లను లిస్ట్ నుంచి తొలగించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ తొలగింపులు వ్యక్తుల ద్వారా కాకుండా, ఓ సాఫ్ట్‌వేర్ ద్వారా కేంద్రీకృతంగా జరిగిందన్నారు. ప్రతి బూత్‌లో మొదటి పేరును ఆ ఆటోమేటెడ్ ప్రోగ్రాం తీసుకుని తొలగించేలా రూపొందించారని తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రక్రియలో రాష్ట్రానికి చెందిన వారు కాకుండా ఇతర ప్రాంతాల ఫోన్లు ఉపయోగించి %ఖ్యా%లతో అప్లికేషన్లు దాఖలు చేసినట్లు ఆయన ఆరోపించారు. వీటి గురించి కర్ణాటకలో సీఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఈసీకి తెలిపినా పట్టించుకోలేదన్నారు.

**విడుదల చేయాలి**

ఈ మొత్తం వ్యవహారం చిన్న స్థాయిలో కాకుండా, పెద్ద ఎత్తున జరిగిందని గాంధీ పేర్కొన్నారు. ఈ తొలగింపులపై ఎన్నికల సంఘం స్పందించకపోతే, అది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే వారిని కాపాడుతున్నట్టు అవుతుందని ఆయన హెచ్చరించారు. ఎన్నికల సంఘం ఒక వారంలోపు తీసివేసిన ఓటర్ల వివరాలు, వాటికి ఉపయోగించిన ఫోన్లు, %ఖ్యా%ల సమాచారం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే, ఇది మరోసారి ఓట్ల చోరీకి నిదర్శనమవుతుందని రాహుల్ గాంధీ అన్నారు.

# రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నిరాధారం.. అవాస్తవం

న్యూఢిల్లీ: ఓట్ల చోరీ పేరిట కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ చేసిన సంచలన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల స్పందించింది. ఆన్‌లైన్‌లో ఓట్లు ఎవరూ తొలగించలేరని ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. అదే సమయంలో మరోవైపు.. బీజేపీ సైతం ఆయన చేసిన ఆరోపణలపై వ్యంగ్యాస్త్రాలు సంధించింది. రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నిరాధారం.. అవాస్తవం. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటునూ తొలగించడం లేదు అని ఈసీ స్పష్టం చేసింది. అదే సమయంలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓట్ల తొలగింపు ప్రయత్నాలను మాత్రం అంగీకరించింది. "ఆ సమయంలో కర్ణాటకలోని ఆలంద్ శాసనసభ నియోజకవర్గంలో ఓటర్లను తొలగించేందుకు కొన్ని విఫలయత్నాలు జరిగాయి. ఈ విషయంపై దర్యాప్తు చేయడానికి ఎన్నికల సంఘం స్వయంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు జరిపింది" అని పేర్కొంది. మరోవైపు రాహుల్ గాంధీ చేసిన ఓట్ల దొంగతనం.. నకిలీ ఓట్ల చేర్పు ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఆయన బాంబు పేలలేదంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. బీజేపీ నేత అనురాగ్ ఠాకూర్ గురువారం మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ భారత్‌ను బంగ్లాదేశ్, నేపాల్ లాంటి పరిస్థితుల్లోకి తీసుకెళ్లాలనుకుంటున్నారు అని మండిపడ్డారు. "ఎన్నికల నిర్వహణ కోసం ఈసీ



నిష్పక్షపాతంగా పనిచేస్తోంది. కానీ రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తూ.. ప్రజల్ని తప్పుదారి పట్టిస్తున్నారు. ఆయన నేతృత్వంలో కాంగ్రెస్ సుమారు 90 ఎన్నికల్లో ఓడిపోయింది. ఆ వైరాగ్యంతోనే ఆయన అసత్య ఆరోపణలు చేస్తున్నారు అని ఠాకూర్ విమర్శించారు. హైడ్రోజన్ బాంబ్ పేలుస్తానన్న రాహుల్.. చివరికి పటాకులతోనే సరిపెట్టారు. ఆరోప ణలే ఆయన రాజకీయ ఆభరణంగా మారాయి. కోర్టు లు క్షమాప ణలు కోరడం, మందలించడం ఆయనకు అలవాటై పోయింది అని అనురాగ్ ఠాకూర్ ఎద్దేవా చేశారు.

# నో ఆల్కహాల్ ప్లీజ్!

**నాన్%-%ఆల్కహాల్ వైపు సోషల్ డ్రింకింగ్ కల్చర్**
**మాక్‌టెయిల్స్‌కు మిలీనియల్స్, జెన్-జీ చీర్స్**
**మారుతున్న పట్టణ యువత ఆలోచనా ధోరణి**



అసలే యూత్.. ఆపై ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యత. ఇంకేముంది భారతీయ మిలీనియల్స్ (29%-%44 సంవత్సరాల వయసు), జెన్%-%జీ తరం (13%-%28 ఏళ్లు) ఆల్కహాల్ లేని లేదా తక్కువ ఆల్కహాల్ ఉన్న పానీయాలను ఎక్కువగా ఎంచుకుంటున్నారు. ఈ ధోరణి ముఖ్యంగా మెట్రో నగరాల్లో బాగా కనిపిస్తోంది. సరదాగా గడిపేందుకు ఆల్కహాల్ మాత్రమే పరిష్కారం కాదన్నది యువతరం మాట. సోషల్ డ్రింకింగ్ కల్చర్ భారత్‌లో క్రమంగా మారుతోంది. నీల్సన్ఐక్యూ తాజా అధ్యయనం ప్రకారం.. సర్వేలో పాలుపంచుకున్న భారతీయ వినియోగదారుల్లో 24% మంది ఆల్కహాల్ రహిత లేదా తక్కువ ఆల్కహాల్ ప్రత్యామ్నాయాలను ఆస్వాదిస్తున్నారు. ఈ విషయంలో ప్రపంచ సగటు 17% ఉంది. ఆల్కహాల్ రహిత లేదా తక్కువ ఆల్కహాల్ ఉన్న పానీయాలను తీసుకుంటున్నవారిలో సగానికి పైగా జెన్%-%జీ, మిలీనియల్స్ ఉన్నారు. ఫిలిప్పీన్స తర్వాత ఆసియా%-%పసిఫిక్ ప్రాంతంలో ఇలాంటి మాక్‌టెయిల్స్‌కు (ఆల్కహాల్ రహిత పానీయాలు) భారత్ రెండో అతిపెద్ద మార్కెట్‌గా అవతరించింది. మనదేశంలో ఉత్తరాదిలో దాదాపు 54% మంది, తూర్పు భారతంలో 50%, పశ్చిమాన 43%, దక్షిణాన 37% మంది ఆల్కహాల్ పానీయాలను ఇష్టపడుతున్నారని నివేదిక తెలిపింది.

**ట్రెండ్‌గా మారుతోంది**

సాంస్కృతిక, సామాజిక వైఖరుల్లో వస్తున్న మార్పులు దేశంలో మద్యపాన రహిత జీవనశైలికి మార్గం సుగమం చేస్తు న్నాయి. మద్యపానానికి దూరంగా ఉండటం అనేది గతంలో మతపరమైన లేదా ఆరోగ్య కారణాలతో ముడిపడి ఉండేది. ప్రస్తుతం ట్రెండ్‌గా మారుతోంది. ఏం తీసుకుంటు న్నాం, వాటి ప్రభావం ఏమిటో తెలుసుకుని మరీ ఆచితూచి వ్యవహరిస్తున్నారు. మిలీనియల్స్, నిపుణులు, పట్టణ వినియోగదారుల నుంచి ఆల్కహాల్ రహిత పానీయాలకు డిమాండ్ పెరుగుతోంది. సంప్రదాయ బీర్ అనుభవాన్ని రాజీ పడకుండా మెట్రోలలో ఈ డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీలు కూడా నూతన ఆవిష్కరణలు చేస్తున్నాయి.

**జీబ్రా స్ట్రిప్పింగ్ ట్రెండ్**


జెన్-జీ అంటేనే సరికొత్త కోరికలు, ఆవి ష్కరణలకు పెట్టింది పేరు. వారు ఇటీవలి కాలంలో జీబ్రా స్ట్రిప్పింగ్ ట్రెండ్‌ను ఎక్కువ గా అనుసరిస్తున్నారు. అంటే ప్రతి ఆల్కహా లిక్ డ్రింక్ తర్వాత ఆల్కహాల్ రహిత పానీ యాలను తీసుకుంటున్నారు. యూత్ ఎక్కు వగా కాక్‌టెయిల్స్, ప్రీమియం డ్రింక్స్ తాగు తున్నారు. విలువ పరంగా చూస్తే వీటి విలు వ ఎక్కువే కావడం గమనార్హం. అందుకే, కొన్ని కంపెనీలు ఆల్కహాల్ లేని పానీయా ల్లో పెట్టుబడులు కూడా పెడుతున్నాయి.

**ఆల్కహాల్ రహితంవైపు..**

నీల్సన్ఐక్యూ అధ్యయనం ప్రకారం భారతదేశంలో 53% మంది పూర్తిగా తాగనివారు లేదా చాలా తక్కువ తాగేవారు.. చట్టబద్ధంగా తాగే వయస్సు కలిగి ఉన్నారు. అంటే.. వీళ్లంతా 18-34 ఏళ్ల లోపు వారన్నమాట. ఇక, ఈ కేటగిరీలో ఉన్న 35-54 ఏళ్లవారు 35 శాతం కాగా, 55 ఏళ్లకుపైబడిన వారు 13 శాతం. ఆల్కహాల్ రహిత పానీయాల వైపు యువత ఆకర్షితులవుతుండటంతో ఈ మార్కెట్ దేశంలో ఇప్పుడిప్పుడే పుంజుకుంటోంది. ప్రధానంగా ఈ ట్రెండ్ మెట్రోల్లో ఎక్కువగా కనిపిస్తోంది. నాన్ ఆల్కహాలిక్ స్పిరిట్స్ లభ్యత గతంలో చాలా పరిమితంగా ఉండేది. ప్రస్తుతం ఇవి విరివిగా లభిస్తుండడం సైతం డిమాండ్‌కు ఆజ్యం పోస్తోంది. పైగా క్విక్ కామర్స్ కంపెనీలు వీటిని నేరుగా కస్టమర్లకు 10 నిమిషాల్లో డెలివరీ చేస్తున్నాయి. హైదరాబాద్, గోవా, బెంగళూరు, పుణే, ముంబై, ఢిల్లీ%-%ఎన్సీఆర్‌లోని బార్లు సరికొత్త మాక్‌టెయిల్స్‌ను తమ కస్టమర్లకు అందిస్తున్నాయి. కోలా పానీయాలు, తాజా లైమ్ సోడా, మొహిటో వంటి ఆల్కహాల్ రహిత పానీ యాలు మెనూలో వెనుక భాగంలో ఉండే రోజులు పోయాయన్నది మార్కెట్ వర్గాల మాట.

## విపక్షాలకు అవకాశమిస్తే.. చొరబాటుదారులతో బిహార్ నిండిపోతుంది

ఇంటర్నెట్ డెస్క్: ఓట్ల చోరీ అంటూ 'ఇండియా' కూటమి తప్పుడు ఆరోపణలు చేస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శించారు. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం



చేసిందన్నారు. బిహార్‌లోని డెహరీ ఆన్ సోన్‌లో పార్టీ శ్రేణులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ మేరకు మాట్లాడారు. బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారని ఆరోపించారు. ఒకవేళ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. రాష్ట్రమంతా చొరబాటుదారులతో నిండిపోతుందని వ్యాఖ్యానించారు. "బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరుగుతూ.. 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే బిహార్ చొరబాటుదారులతో నిండిపోతుందని చెప్పండి. అదేవిధంగా 'ఓట్ల చోరీ' అంటూ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి భాజపా యత్నిస్తుందని గతంలో ఇదే తరహా ఆరోపణలు చేశారు. కానీ.. అలాంటిదేమీ జరగలేదు కదా" అని కాషాయ శ్రేణులను ఉద్దేశించి అమిత్ షా పేర్కొన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు అమిత్ షా ఈ పర్యటన చేపట్టారు. మగధ-శాహాబాద్ ప్రాంతంలోని 10 జిల్లాల నేతలతో సమావేశమయ్యారు. 2020 అసెంబ్లీ ఎన్నికలు, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ ఎన్డీయే పనితీరు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. అంతకుముందు సీఎం నీతీశ్ కుమార్ పాట్నాలో అమిత్ షాను కలిశారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని ఇటీవల ప్రధాని మోదీ సమక్షంలో నీతీశ్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# యశోద హాస్పిటల్ లో అడ్వాన్స్ ఆస్టియో ఆర్థరైటిస్తో కి రోబోటిక్ ట్రైలేటరల్ మోకాలి మార్పిడి

**62 ఏళ్ల వ్యక్తికి సరికొత్త జీవితం అందించిన యశోద హాస్పిటల్స్**

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి )** యశోద హాస్పిటల్స్ వారు ఖమ్మం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ చీఫ్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఉదయ్ కృష్ణ మైనేని మాట్లాడుతూ దీర్ఘకాలికంగా రెండు మోకాళ్లలో తీవ్రమైన ఆస్టియో ఆర్థరైటిస్తో బాధపడుతున్న కంచికచర్లకు చెందిన 62 ఏళ్ల పురుషుడు లెనిన్ బాబు రాయల ద్విపార్శ్వ రోబోటిక్ టోటల్ నీ రీప్లేస్మెంట్ విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు . దీర్ఘకాలిక ద్విపార్శ్వ మోకాలి నొప్పి కీళ్ల దృఢత్వం నడవడానికి ఇబ్బంది వంటి సమస్యలతో లెనిన్ బాబు యశోద హాస్పిటల్ కు వచ్చారని ఇది అతని రోజువారీ కార్యకలాపాలను గణనీయంగా ప్రభావితం చేసిందని క్లినికల్ పరీక్షలు మరియు డయాగ్నస్టిక్ ఇమేజింగ్ రెండు మోకాళ్లలో అధునాతన ఆస్టియో ఆర్థరైటిస్ ఉన్నట్లు నిర్ధారించాయి. దీనితో ఆయనకు రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అవసరమని డాక్టర్లు నిర్ధారించి ఈ ప్రక్రియను జూన్ 24 2025 న చీఫ్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఉదయ్ కృష్ణ మైనేని బృంద సభ్యులైన కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ట్రామా అండ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ రవీష్ అజ్మీరా అధునాతన స్మిత్ నెఫ్యూ కొరి రోబోటిక్ సిస్టమ్ ను ఉపయోగించి ఉన్నతమైన మన్నిక మరియు తక్కువ బరువు కలిగిన ఆక్సీనియం ప్రొస్థెసిస్ ఇంప్లాంట్లను ఈ సర్జరీలో ఉపయోగించారని అన్నారు.రోబోటిక్ కీళ్ల మార్పిడి బోన్ కట్స్ అమరికలో గతంలో ఎన్నడూ లేనంత ఖచ్చితంగా చేయడానికి వీలవుతుందని ఇది కీళ్ల జీవితకాలం మరియు రోగి జీవనశైలిని మెరుగుపరచడంలో కీలకం. లెనిన్ బాబు కేసు ఆధునిక పద్ధతులు ముందస్తు రోగ నిర్ధారణ నిపుణుల సంరక్షణతో కలిపితే తిరిగి నడవడం జీవన నాణ్యతను అత్యుత్తమంగా ఎలా పునరుద్ధరించగలవో రుజువు చేస్తుందని యశోద హాస్పిటల్స్ హిప్ అండ్ మోకాలి రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్. ఉదయ్ కృష్ణ మైనేని ఎంఎస్ ఎంసిహెచ్(ఆర్థో, యూకే) బృంద సభ్యులైన కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ట్రామా రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్. రవీష్ అజ్మీరా లు అన్నారు.సర్జరీ తర్వాత పేషంట్ కు క్వాడ్రిసెప్స్ మరియు హామ్ స్టింగ్ బలోపేతం మోకాలి రోమ్ లేచి నడవడమే కాకుండా అత్యంత తక్కువ సమయంలోనే నొప్పి కూడా తగ్గడంతో ఆరోగ్యమైన స్థితిలో అతను డిశ్చార్జ్ చేయబడ్డారు. విజయవంతంగా నిర్వహించిన ఈ సర్జరీ ఆర్థోపెడిక్ విభాగంలో యశోద హాస్పిటల్స్ యొక్క నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తుంది.కీళ్ల రుగ్మతలతో బాధపడుతున్న పేషెంట్లకు రోబోటిక్ సర్జరీ కంప్యూటర్ నావిగేషన్ వంటి అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుంది.గత ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు ( సికింద్రాబాద్ సోమాజిగూడ మలక్ పేట్ హైటెక్ సిటీ ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్.వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు చురుకైన నాయకత్వం బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్



హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది.పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది. అరుదైన సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది.యశోద గ్రూప్ మెడిసిన్ మరియు సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ సబ్ స్పెషాలిటీలో అదునాతన రోగనిర్ధారణ చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం అధునాతన విధానాలను నిర్వహిస్తుంది. భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్లో 4000 పడకల సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుందని డాక్టర్లు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



**హైదరాబాద్( సూర్య ప్రతినిధి)** ప్రభుత్వ జూనియర్ కళాశాల నల్గొండ లో 1977-79 లో ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో చదివిన పూర్వ విద్యార్థులు 18 సెప్టెంబర్ 2025 గురువారం నాడు హైదరాబాదులో గల గ్రీన్ రిచ్ రిసార్ట్ లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మృతి చెందిన మిత్రులకు అధ్యాపకులకు సహాధ్యాయులకు వారి ఆత్మ శాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం తమకు విద్య బుద్ధులు నేర్పిన పూర్వపు లెక్చరర్స్ మధుసూదన్ ఛత్రజ్ఞాన్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. 46 సంవత్సరముల తర్వాత కలుసుకున్న సహాధ్యాయులు ఒకరినొకరు ఆత్మీయులుగా పలకరించుకున్నారు. ఉదయము నుంచి సాయంత్రం వరకు ఆటలు పాటలు వినోద కార్యక్రమాలతో ఆనాటి మధుర శ్రుతులు గుర్తు చేసుకొని ఉల్లాసంగా గడిపి నారు వీరిలో చాలామంది ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలు చేసి పదవి విరమణ చేసిన వారే.ఈ కార్యక్రమంలో సదా శివరెడ్డి కొండ క్రింది కందిమల్ల శంకర్ రెడ్డి మురిశెట్టి అంజయ్య పన్నాల గోపాల్ రెడ్డి అనిల్ గొల్ల రవీందర్ రెడ్డి చాడ హరీష్ కుమార్ బాల్ రెడ్డి వెంకటరెడ్డి పొనుగోటి మనోహర్ మహిమూద్ ప్రతాపరెడ్డి దయానంద్ సుబ్రహ్మణ్యం లింగయ్య తదితరులు మొత్తం 55 మంది పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి భీమా పథకాలు ఉపయోగించుకోవాలి

**ప్లంబర్, ఎలక్ట్రిషన్ కార్మికులకు బీమా కార్డులు పంపిణీ**

**సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**



**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 18( ప్రభాత సూర్య):** కార్మికుల సంక్షేమానికి బీమా పథకాలు ఉపయోగించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు, యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇమ్రాన్ తో కలిసి కార్మికులను ఏఐటియుసి లో కి కండువా కప్పి ఆహ్వానించి అనంతరం సమగ్ర భద్రత భీమా పథకం కార్డులను ప్లంబర్ ఎలక్ట్రిషన్ కార్మికులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు సమాజానికి వెన్నుముక లాంటి వారు ఇలాంటి కార్మికులకు ప్రభుత్వం మరిన్ని పథకాలు ప్రవేశపెట్టాలని పేర్కొన్నారు.పనిచేసిన సమయాలలో ఎలాంటి ప్రమాదాలు జరిగినా కుటుంబాలు ఇబ్బంది కలగాకుండా ఉండేందుకు ఈ బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ,నాయకులు వీరమల్ల యాదయ్య, ముత్యాల అంజయ్య,పల్లె మల్లారెడ్డి,ఎర్రోళ్ల లింగస్వామి, దుబ్బాక సంజీవ, బోయ శంకరయ్య, సింగపంగా రమేష్, శంకరయ్య, అర్జున్, వంశీ,రాపర్తి గోవర్ధన్,బైకని శ్రీను, పొట్ట గణేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా స్వచ్ఛభారత్

**ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేసిన బీజేపీ నాయకులు**



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 18( ప్రభాత సూర్య ):** ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో బీజేపీ నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆలయ ప్రాంగణంలో ఉన్న చెత్త, పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఎంతో మేలు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి, బచ్చనబోయిన దేవేందర్, జక్కలి రాజు, బండమీది కిరణ్ సంపతి సుధాకర్, ఎలిజాల శ్రీను, నర్రి నరసింహ పాల్గొన్నారు.

## హర్యానా మాజీ గవర్నర్ దత్తాత్రేయని కలిసిన

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర**

**కార్యదర్శి గణం నర్సింహ్మ కురుమ**



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 18( ప్రభాత సూర్య):** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ని హైదరాబాద్ రామ్ నగర్ లో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సాలువతో సన్మానం చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మ కురుమ. ఈ నెల అక్టోబర్ 3 న జరిగే దసర అలయ్ బలయ్ కి హాజరు కావాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ బృందాన్ని ప్రత్యేకంగా ఆహ్వానించిన బండారు దత్తాత్రేయ. దసరా పండుగ వేడుకల సందర్భంగా దత్తాత్రేయ నిర్వహిస్తున్న 'అలయ్ బలయ్' కార్యక్రమం నేపథ్యంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో దత్తన్నను కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అలయ్ బలయ్ కార్యక్రమం సామాజిక సమైక్యత, సేవా భావనలను ప్రోత్సహించి ఐక్యతా భావాన్ని బలోపేతం చేసే కార్యక్రమంగా అభివర్ణించారు. రాజకీయాలకు అతీతంగా వివిధ రంగాల ప్రముఖులను ఏకతాటిపైకి తీసుకొచ్చి సమైక్యతా భావనను బలోపేతం చేసే ఈ కార్యక్రమం అసాధారణమైనదని ప్రశంసించారు. బండారు దత్తాత్రేయ సేవలు దేశం, రాష్ట్రాల అభివృద్ధికి మరింత ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి కురుమ, గణం గిరిప్రసాద్ కురుమ, బిసి సంఘం రాష్ట్ర నాయకులు గూడూరు భాస్కర్ మేరు, బీసీ మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు సిద్ధాంతం శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక డంపు ను సీజ్ చేసిన-ఎస్ఐ జగన్


**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 18( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లోని పుట్టపాక గ్రామం సమీపంలోని సాయిగాని బావి వద్ద అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపును పోలీసులు గురువారం సీజ్ చేశారు. మునుగోడు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలించి లారీల ద్వారా రవాణా చేస్తున్నారని అందిన సమాచారం మేరకు ఎస్సై జగన్ అక్కడికి చేరుకున్నారు.ఈ సందర్భంగా, పోలీసులు ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున నిల్వ ఉన్న ఇసుకను గుర్తించి, డంపును సీజ్ చేశారు.విచారణలో ఈ డంపు పుట్టపాక గ్రామానికి చెందిన ఈదుల రాకేష్ అనే వ్యక్తిదిగా తేలింది. దీంతో పోలీసులు రాకేష్పై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై జగన్ మాట్లాడుతూ, ఇకపై ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించినా, లేదా నిల్వ చేసినా వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అక్రమ రవాణాకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా



ఉంటుందని తెలిపారు

## ఘనంగా మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు...








శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారి నివాసంలో ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ తో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, అక్బర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రఘు గౌడ్ జన్మదిన వేడుకలు



**శుభాకాంక్షలు తెలిపిన డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (ప్రభాత సూర్య) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘు గౌడ్ జన్మదిన వేడుకలు నాయకుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మేరకు కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల విష్ణు, మందుల శివకుమార్, శ్రీరాములు వెంకటేష్, పంతం వెంకటేశ్వర్లు రఘు గౌడు కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,



ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని వేడుకున్నారు. బస్తీలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేనున్నా అంటూ ముందు నడిచే వ్యక్తి రఘు గౌడ్ అని అన్నారు.

## ఘనంగా మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారి నివాసంలో ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ తో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, అక్బర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## లింగోజి గూడెం ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛభారత్



**చౌటుప్పల్.సెప్టెంబర్ 18. ప్రభాత సూర్య :** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ 3వ, వార్డు లింగోజిగూడెం లోని 28,29 వ బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా సేవా పక్షం-2025 గాను స్వచ్ఛభారత్, ఆత్మనిర్భర భారత్, వికసిత్ భారత్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పలు సేవా కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమంను గురువారం నిర్వహించి పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులను అరికట్టవచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పొందవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణ గౌని శంకరయ్య, పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్,బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి,కడారి ఐలయ్య, పర్నే అంజిరెడ్డి, ఉదరి రంగయ్య, పర్నే శేఖర్ రెడ్డి,ఎర్రగోని మల్లేశం, బోసి కృష్ణ, పిల్ల శ్రీధర్, బాతరాజు గణేష్, శివశంకర్, బొడ్డు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారమే పంచాయితీ రాజ్ లక్ష్యం

భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయ తీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థలవ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగు ణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వ పరిపాలనా సంస్థలు రూపు దిద్దుకున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్ర ప్రదేశ్ లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతి సమితి, జిల్లా స్థాయి లో జిల్లా పరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్ గా మార్చారు. కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగా త్మక ప్రాతిపదికగా, సమాజ వికాసా భివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుక బడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యా లు, కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్) గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీ ని 1956లో నియమించా రు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి. బల్వంతరాయ్ మెహతా (1900 ఫిబ్రవరి 19 – 1965 సెప్టెంబరు 19) స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక కార్యకర్త, పంచాయితీ రాజ్ నూతన వ్యవస్థ మార్గదర్శకుడు. ఆయన బర్డోలి సత్యాగ్రహ భాగస్వామి. గుజరాత్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా పనిచేశాడు. స్వయం పాలన కోసం ప్రజల పోరాటం ఆయన జీవితా శయం. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సంబంధంగా... "బల్వంతరాయ్ మెహతా కమిటీ" సిఫార్సులు దేశంలో అమలు పరచబడి, ప్రాచుర్యం పొందిన పంచాయితీ రాజ్ అనే విప్లవాత్మక కార్యక్రమంతో మెహతా గుర్తింపు పొందాడు. స్వాతంత్ర్యం తరువాత మెహతా భారతదేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యా డు. పార్లమెంట్ అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా భారత దేశపు



పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించ బడ్డాడు. 1952, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన సమాజ అభివృద్ధి కారక్రమం ప్రాతి పదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్ రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయినాయో సమీ క్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది. బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 – అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ను సిఫారసు చేస్తూ, తన నివేదిక ను 1957, నవంబరు 24న జాతీ యాభివృద్ధి మండలికి సమర్పించిం ది. కమిటీ నివేదికను జాతీయా భివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీరాజ్ సంస్థఏర్పాటుకు ప్రయత్నించాయి. భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచ నంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానా న్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం..."నేడు ప్రారంభమ వుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి". మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూ ప్రారంభించారు. బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు... దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి. 1) జిల్లా స్థాయిలో – జిల్లా పరిషత్, 2) బ్లాకు స్థాయిలో – పంచాయతీ సమితి, 3) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీప్రజల భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నిక లను నిర్వహించాలి. ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమ బద్ధంగా ఎన్నికలు జరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి. స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి. కింది స్థాయి లో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయుల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి. అధికారాల, పరి పాలనా, వనరుల, ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించడం, ప్రజలను రాజకీయంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధన కోసం స్వాతంత్ర్యానంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనవంతు కృషి చేస్తూనే ఉన్నాయి.

# మనసు కవి ఆత్రేయ

1921 మే 7 న శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సూళ్ళూరుపేట మండలంలో గల మంగళంపాడు గ్రామంలో ఆత్రేయ జన్మించారు. తండ్రి కృష్ణమాచార్యులు. తల్లి సీతమ్మ. చిన్నప్పటినుండి నాటకంలోని పద్యాలను రాగయుక్తంగా చదివేవారు. సమాజంలో మధ్య తరగతి కుటుంబ సమస్యలను తీసుకుని మనోహరమైన నాటకాలుగా మలిచారు. 'ప్రవర్తన', 'ఎన్.జి.వో' నాటకాలు ఆంధ్ర నాటక కళా పరిషత్ అవార్డుల ను గెలుచు కున్నాయి. విశేషంగా రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో ప్రదర్శనలు జరిగాయి. అలాగే 'కప్పలు' బాగా ప్రాచుర్యం పొందిన నాటకం. రాయలసీమ క్షామ పరిస్థితుల ను వివరించే 'మాయ' నాటకం, స్వాతంత్ర్యానంతరం దేశంలో చెలరేగిన హిందూ ముస్లిం హింసాకండను 'ఈనాడు' అనే మూడంకాల నాటకం, విశ్వశాంతిని కాంక్షించే 'విశ్వశాంతి' నాటకాన్ని రచించారు. విశ్వశాంతి నాటకానికి కూడా రాష్ట్ర స్థాయి బహుమతి లభించింది. 'సామ్రాట్ అశోక', 'గౌతమ బుద్ధ', 'భయం' నాటకాలు కూడా వ్రాసారు. ఆత్రేయ పలు చలన చిత్రాలకు సంభాషణలు, పాటలు రాశారు. ఆయన పాటలలో ఎక్కువగా మనసుకు సంబంధించిన ప్రస్తావన ఉండటం వలన అతను మనసు కవి, మన సుకవి అయ్యారు. దీక్ష (1950) చిత్రానికి తొలిసారి గీత రచన, అదే సంవత్సరంలో విడుదలైన సంసారం చిత్రానికి తొలిసారి కథా రచన చేసారు. వాగ్ధానం (1961) చిత్రాన్ని నిర్మించి, దర్శకత్వం కూడా చేసాడు. చిన్ని చిన్ని పదాలతో స్పష్టమైన భావాన్ని పలికించడంలో ఆత్రేయ ఘనాపాఠి. తెలుగు పాటను ఆస్వాదించే అందరి మనసులను దోచుకున్న ఈ మనసు కవి 1989, సెప్టెంబర్ 13 న ఈ లోకాన్ని వదిలిపోయారు. ఆత్రేయ తాత్విక ధోరణితో రాసిన సంభాషణలు జీవిత తత్వాన్ని గుట్టు విప్పుతాయి. జీవితాన్ని కాచి వడబోసిన నగ్నసత్యాలు. ప్రతి వ్యక్తి జీవితానికి మార్గ దర్శకాలు. "వెలుగు నీడలు" చిత్రంలో ఇటువంటి ఓ అద్భుత సంభాషణ తనదైన శైలిలో రాసి ఓ సన్నివేశానికి ఆత్రేయ జీవం పోసారు. సెంటిమెంటల్ అనే పదానికి భావగర్భితమైన, కరుణ రసముగల, శృంగార భావములుగల అర్థాలున్నాయి. సినిమా పరిభాషలో సెంటిమెంటల్ డైలాగ్స్ అంటే పరస్పర ప్రేమాను రాగాలను, ఆత్మీయానుబంధాలతో, కరుణరస భరితంగా ఒకరికొకరు సంభాషించు కోవడం. సెంటిమెంటల్ డైలాగ్స్ రాయడంలో ఆత్రేయది అందెవేసిన చెయ్యి. ఆత్రేయకు లేడీస్ సెంటిమెంట్లు లేకపోయినా లేడీస్ సెంటిమెంట్ డైలాగ్స్ బాగా రాస్తారని చెప్పుకుంటారు. ఆత్రేయ గొప్ప వేదాంతి. ప్రతి విషయాన్ని వాస్తవిక దృష్టితో ఆలోచించి సంభాషణలను సమకూర్చాడు. "వేదాంతం, వైరాగ్యం ఒంటపడితే చాలా ప్రమాదం. వాటి జోలికిపోకుండా ఉంటే చాలా మంచిది. అవి మనిషిలోని కార్య దీక్షను, గట్టి విశ్వాసాలను దెబ్బతీస్తాయి" అని ఆత్రేయ అనే



వారు. శృంగార రసం శృతి మించితే అశ్లీలం అవుతుంది. ఇటువంటి కొన్ని సన్నివేశాలకు రచయిత పచ్చిగా రాయక తప్పదు. నేను రాయను అని మడికట్టుకు కూర్చుంటే సినీ రచయితగా చిత్ర పరిశ్రమలో ఏ రచయితా నిలబడ లేడు. ఈ కారణమే ఆత్రేయను బూత్రేయ అని కూడా పేరు మూట గట్టుకునేలా చేసింది. 'దీక్ష' (1950) చిత్రానికి తొలిసారి అతను పాటలు రాశారు. "పోరా బాబు పో.." అంటూ సాగే పాట ప్రేక్షకులను, సినీ మేకర్స్‌ని బాగా ఆకట్టుకోవడం ఆత్రేయ పాటల్లోని మాధుర్యం ఏంటో సినిమా పరిశ్రమకు తెలిసింది. అదే ఏడాదిలో విడుదలైన 'సంసారం' చిత్రానికి తొలిసారి కథా రచన కూడా చేశారు. దీంతో దర్శక, నిర్మాతలంతా ఆత్రేయతో పాటలు రాయించేందుకు క్యూ కట్టారు. 'అర్థాంగి' చిత్రంలో 'రాక రాక వచ్చావు చందమామా..', 'తోడి కోడళ్ళు' చిత్రంలో 'కారులో షికారుకెళ్లి...', 'శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం'లో 'శేషశైలవాసా శ్రీ వెంకటేషా...', 'మంచి మనసులు'ల్లో 'శిలలపై శిల్పాలు చెక్కినారు...', 'మూగ మనసులు' చిత్రంలో 'ముద్దబంతి పువ్వులో...' 'డాక్టర్ చక్రవర్తి'లో 'నీవులేక వీణ ...', 'అంతస్తులు'లో 'తెల్ల చీర కట్టుకున్నది ఎవరి కోసము...', 'ప్రేమ్‌నగర్'లో 'నేను పుట్టాను ఈ లోకం మెచ్చింది. నేను ఏడ్చాను ఈ లోకం నవ్వింది. నేను నవ్వాను ఈ లోకం ఏడ్చింది...', 'మరోచరిత్ర'లో 'ఏ తీగ పువ్వునో ఏ కొమ్మ తేటినో...', 'ఇంద్ర ధనస్సు'లో 'నేనొక ప్రేమ పిపాసిని నీవొక ఆశ్రమ వాసివి...', 'అంతులేని కథ'లో 'కళ్ళల్లో ఉన్నదేదో కన్నులకు తెలుసు...', 'మరో చరిత్ర'లో 'విధి చేయు వింతలన్నీ...', 'ఇది కథ కాదు'లో 'సరిగమలు గలగలలు...', 'స్వాతిముత్యం'లో 'చిన్నారి పొన్నారి కిట్టయ్య...' తోపాటు 'తేనే మనసులు', 'ప్రైవేట్ మాస్టర్', 'బ్రహ్మచారి', 'మట్టిలో మాణిక్యం', 'బడి పంతులు', 'పాపం పసివాడు', 'భక్త తుకారం', 'బాబు', 'జ్యోతి', 'అందమైన అనుబంధం', 'గుప్పెడు మనసు', 'ఆకలి రాజ్యం', 'అభిలాష', 'కోకిలమ్మ', 'అభినందన', 'ప్రేమ' వంటి చిత్రాల్లో 400లకుపైగా పాటలు రాసి తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు. పాటలన్ని భావోద్వేగాల సమాహారంగా ఉండటంతో ఆత్రేయను 'మనసు కవి'గా ప్రేక్షకులు, అభిమానులు అభివర్ణించారు. ఎంతటి బరువైన భావాలనైనా అర్థవంతమైన తేలికైన పదాలతో పలికించడంతో ఆత్రేయ దిట్ట. మూడున్నర దశాబ్దాల సినీ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను చవిచూశారు. పాటల్లో తన అనుభవాలను పొదిగి, గుండె బరువును దించుకునే వారని ఆయన సన్నిహితులు పలు సందర్భాల్లో చెప్పారు. రాయక నిర్మాతలనూ రాసి ప్రేక్షకులనూ ఏడిపిస్తాడని ఆయన పై ఓ ఛలోక్తి. కానీ ఆత్రేయ... రాస్తూ నేనెంత ఏడుస్తానో ఎందరికి తెలుసు అనేవారు. తెలుగు సినిమా పాటలను మామూలు వాడుక మాటలతోనే రాయగలిగిన ప్రతిభా శాలి ఆత్రేయ. ఉదాహరణకు, తేనె మనసులు సినిమాలో ఈ రెండు పాటలు "ఏవమ్మా నిన్నేనమ్మా ఏలా ఉన్నావు," "నీ ఎదుట నేను వారెదుట నీవు, మా ఎదుట ఓ మామా ఎప్పుడుంటావు." అలాగే ప్రేమనగర్ సినిమాలో "నేను పుట్టాను ఈలోకం మెచ్చింది,, నేను ఏడ్చాను ఈ లోకం నవ్వింది, నేను నవ్వాను ఈ లోకం ఏడ్చింది." పాట,, "తేట తేట తెలుగులా తెల్లవారి వెలుగులా" పాట. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ చిట్టా అనంతమే అవుతుంది. మరోచరిత్ర సినిమాకి రాసిన పాటలు/ ఏ తీగ పువ్వునో...ఏ కొమ్మ తేటినో.../ పదహారేళ్లకు...నీలో నాలో/ బలే బలే మగాడివోయ్ ...నీ అన నీ దానినోయ్...అనే పాటలు ఇప్పటికి శ్రోతలని అలరిస్తూనే ఉన్నాయి. కృష్ణ, శారదలు నటించిన "ఇంద్రధనుస్సు" సినిమాలోని పాట "నేనొక ప్రేమ పిపాసిని నీవొక ఆశ్రమ వాసివి" అనే పాట ఆత్రేయకు అత్యంత ఇష్టమైన పాటగా చెబుతారు. అతన్ను ఒకసారి ఏదో సందర్భంలో ఈ పాట నా జీవితానికి సంబంధించిన పాట అని చెప్పారు. మనసును గూర్చి ఆత్రేయ రాసినన్ని పాటలు వేరొకరు రాసి ఉండలేదు. అందుకనే ఆయనను మనసు కవి అనేవారు. ఆత్రేయ పాటల రచయిత మాత్రమే కాకుండా, అనేక సినిమాలకు మాటల రచయితగా కూడా ఉన్నారు. ముఖ్యంగా ప్రేమనగర్ సినిమా విజయంలో ఆత్రేయ రాసిన పాటలు, మాటలు ముఖ్యభూమిక వహించిందంటే అతిశయోక్తి కాదు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం కు ఎలక్ట్రీషియాన్

దాతగా- గోనెల శివ



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ ( ప్రభాత సూర్య ):** స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో గత కొన్ని రోజులుగా షాక్ సర్క్యూట్ తో లైట్స్ అన్ని కాలిపోయి వెలగడం లేదు ఈ సమస్య పై బజరంగ్ దళ్ జనగామ జిల్లా కన్వీనర్ గోనెల రమేష్ స్పందించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా ధాత గోనెల శివ స్పందించి ఎలక్ట్రిషియాన్ నూతన పైప్ ఫిటింగ్, వైరింగ్, లైట్స్ ఏర్పాటుకు ముందుకు రావడం తో గురువారం స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చెరువు కట్టమీద ఉన్నటువంటి హనుమాన్ దేవాలయంలో నూతన లైట్స్ ని ఫిటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కుంభం కుమారస్వామి, గోనెల రాకేష్, నీల అనిల్, గొడుగు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

# కార్యదీక్షతకు నిలువుటద్దం

ఆయన నిజాం వ్యతిరేక పోరాటయోధులలో ప్రముఖుడు. స్వార్థం అనే పదాన్ని దగ్గరకు రానీయకుండా, రాజకీయ పదవులకు ఏనాడూ పాకులాడకుండా, కేవలం ప్రజలకు, విలువల కొరకు ఎంతటి వారినైనా, ఎదిరించి ధైర్యంగా నిర్మొహమాటంగా నిలబడటం ఆయనకే చెల్లింది. సంస్థానాలలో స్వాతంత్ర్య యోధులను కేంద్ర ప్రభుత్వం గుర్తించకపోవడాన్ని అవమానంగా భావించి, పోరాడి సంస్థానాల లోని స్వాతంత్ర్య యోధులకు కూడా పెన్షన్ సౌకర్యం లభింప చేసిన ఘనత ఆయనదే. హైదరాబాదు స్వాతంత్ర్య సమర చరిత్రను ప్రామాణిక పద్ధతుల్లో గ్రంథస్థం చేయించిన కృషీవలుడు ఆయన. వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు చెల్లవని కోర్టు తీర్పు ఇవ్వగా దాంతో బలహీన వర్గాల నాయకు లందరిని ఒక తాటిపైకి తెచ్చి, ఒక కార్యవర్గాన్ని ఏర్పరిచి దానికి కన్వీనరు అయి సుప్రీం కోర్టుకు వెళ్లి హైకోర్టు తీర్పును రద్దు చేయించిన గొప్పతనం ఆయనదే. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు అకాడమి లాగ హిందీ అకాడమి ఉండాలని ఉద్యమించి ప్రభుత్వాన్ని ఒప్పించి స్థాపించి దానికి తానే ఉపాధ్యక్షులయ్యారు. ఆయనే పోరాట పటిమకు, కార్యదీక్షతకు నిలువుటద్దంగా నిలిచిన యోధుడు కాటం లక్ష్మీ నారాయణ. కాటం లక్ష్మీనారాయణ (సెప్టెంబరు 19, 1924 – ఫిబ్రవరి 25, 2010) రంగారెడ్డి జిల్లా శంషాబాదులో, లక్ష్మయ్య, సత్తెమ్మ దంపతులకు 1924 వ సంవత్సరంలో సెప్టెంబరు 19 న జన్మించారు. అయన తాత కాటం నారాయణ స్థానిక జమీందారుల అకృత్యాలను ఎదిరించిన ధైర్యవంతులు. తాత పేరుతో పాటు ధైర్య సాహసాలు కూడా పుణికి తెచ్చు కున్నారు. 1942 అక్టోబరు 12 న బూర్గుల రామకృష్ణారావు చాదర్ ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండులో సత్యాగ్రహం చేయడానికి సన్నాహాలు చేసిన సందర్భంలో నైజాము పోలీసులు బూర్గుల రామకృష్ణారావును, లక్ష్మీ నారాయణను అరెస్ట్ చేశారు. అప్పటికి నారాయణ వయస్సు పంతొమ్మిది. అప్పటి నుండి లక్ష్మీనారాయణ బూర్గుల రామకృష్ణారావుని గురువుగా బావించారు. పోలీసులు లక్ష్మీనారాయణను ఏడు నెలల పాటు చెంచల్ గూడ జైల్లో వుంచారు. తర్వాత లక్ష్మీనారాయణ న్యాయవిద్య పూర్తిచేసి బూర్గులవారి వద్దనే జూనియర్ లాయర్‌గా చేరారు. బూర్గులతో పాటు అన్ని కార్య కలాపలాలలో క్రియా శీలక పాత్ర పోషించారు. ఆనాటి సామాజికి సమస్యలలో కూడా పాలు పంచుకున్నారు. నిజాం ప్రభుత్వ ఆజ్ఞలను దిక్కరించి హిందీ పాఠశాలను స్థాపించారు. ఖాదీ వ్యాప్తి, దళిత జనోద్ధరణ వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఆచార్య రంగా ప్రేరణతో 1945లో లక్ష్మీనారాయణ హైదరాబాదు యువ జన కాంగ్రేసు స్థాపించి తాను ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. లక్ష్మీ నారాయణ ఏదో ఒక ఉద్యమంలో పాల్గొనడం, అరెస్ట్ కావడం, తిరిగి రావడం, మళ్లి జైలుకెళ్లడం నిత్య కృత్యంగా మారింది. నిజాం పాలన అంతమై, నూతన రాష్ట్రం ఏర్పాటు అయ్యాక, ఆర్థిక, సాంకేతిక, వైజ్ఞానిక రంగాలలో రాష్ట్ర పునర్ నిర్మాణానికి 1949 డిసెంబరులో "జనత" పేరుతో ఒక పత్రికను ప్రారంబించారు. గతంలో రజాకార్ల చేతిలో హతుడైన షోయబుల్లా ఖాన్తో కలిసి పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం ఇప్పు డితనికి బాగా ఉపక రించింది. అంతే గాక రైతుల సమస్యల పరిష్కారానికి 1952లో రాష్ట్ర కర్షక సంఘాన్ని స్థాపించారు."తెలుగు భూమి" అనే మరొక పత్రికను 1969లో ప్రారంబించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో తెలుగు అకాడమి లాగ హింది అకాడమి ఉండాలని ఉద్యమించి ప్రభుత్వాన్ని ఒప్పించి స్థాపించి దానికి తానే ఉపాధ్యక్షులయ్యారు. 1968లో హైకోర్టు వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు చెల్లవని తీర్పు ఇవ్వగా దాంతో బలహీన వర్గాల నాయకులందరిని ఒక తాటిపైకి తెచ్చి ఒక కార్యవర్గాన్ని ఏర్పరిచి దానికి కన్వీనరు అయి సుప్రీం కోర్టుకు వెళ్లి హైకోర్టు తీర్పును రద్దు చేయించారు. ఆ సందర్భంలో ఒక మహా సభ ఏర్పాటు చేయించారు. దానికి లక్షలాది మంది రాగా నాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంది కూడా రావడం విశేషం.లక్ష్మీ నారాయణ సాధించిన ఘన విజయాలలో ఇది ఒకటి. స్వాతంత్ర్య ఉద్యమాలలో పాల్గొన్న యోధులకు పెన్షన్ ఒక వరం లాంటిది అని నమ్మేవారు లక్ష్మీ నారాయణ. స్వతంత్ర భారత్ లో ఈ అవకాశాన్ని అందరు వినియోగించు కుంటున్నా.... నిజాం పాలిత ప్రాంతాల యోధులకు ఆ అవకాశం రాలేదు. దీనిపై లక్ష్మీ నారాయణ కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపారు. కేంద్రం అంగీకరించక పోవడంతో లక్ష్మీ నారాయణ " తెలంగాణ సమర యోధుని సత్యాగ్రహం" అని రాసిన ఒక అట్టను మెడలో వేసుకుని ప్రధాని ఇంటి ముందు నిరాహార

# తనపై మీడియాలో, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలను పుకార్లను తీవ్రంగా ఖండించిన రాజ్ గోపాల్ రెడ్డి




**సంస్థాన్ నారాయణపూర, సెప్టెంబర్ 18( ప్రభాత సూర్య ):** కొన్ని చానల్లో సోషల్ మీడియాలో నా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బ తినే విధంగా తప్పుడు వార్తలు వస్తున్నాయి ఈ మధ్యకాలంలో ఆంధ్రజ్యోతి పేపర్ ని తలపించేలా అందజ్యోతి అనే పేరుతో ప్రింట్ చేసి కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతి లేదన్న రాజగోపాల్ రెడ్డి అనే శీర్షికన నేను అనని మాటలు అన్నట్లు ప్రచురిస్తున్నారు.. కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతి గురించి మొట్టమొదటి అసెంబ్లీలో ప్రస్తావించిందే నేను నాకు మంత్రి పదవి రానందుకు రేవంత్ రెడ్డి పైన, ప్రభుత్వం పైన నేను అనని మాటలను అన్నట్టు తప్పుడు కథనాలను సృష్టించి అబద్దాలను ప్రచారం చేస్తున్నారు. నా పైన వచ్చే తప్పుడు వార్తలను అబద్దాలను తీవ్రంగా ఖండిస్తున్నా. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఒకసారి ఎంపీగా ఒకసారి ఎమ్మెల్సీగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాకు కాంగ్రెస్ పార్టీ అన్న సోనియా గాంధీ, అన్న రాహుల్ గాంధీ అన్నా ఎంతో అభిమానం మా కుటుంబమే కాంగ్రెస్ పార్టీ నేపథ్యం నేను రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని, పార్టీ పెడుతున్నానని తప్పుడు వార్తలు రాస్తున్నారు. కొందరు గిట్టని వ్యక్తులు నా ప్రతిష్ట దెబ్బతీయడానికి సోషల్ మీడియా ద్వారా అవస్తవాలు పుకార్లు ప్రచారం చేస్తున్నారు. దయచేసి తెలంగాణ సమాజం పుకార్లను నమ్మకండి కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు దృష్ట్యా, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కొన్ని సందర్భాలలో అంతర్గతంగా బహిర్గతంగా ఈ విధంగా చేస్తే బాగుంటుంది అని కొన్ని వేదికల్లో చెప్పడం జరిగింది. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ విషయంలో కొంతమంది అనుకూలంగా మార్చుకున్నారని అనుమానాలు ఉన్నాయి. భూ నిర్వాసితుల విషయంలో కూడా తగిన పరిహారం ఇచ్చి న్యాయం చేస్తే బాగుంటుంది అని నా అభిప్రాయం చెప్పాను. గురువారం కూడా నేను గుంటూరు ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరవ్వడానికి వెళ్తుంటే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని కలవడానికి వెళ్తున్నాడని పుకార్లు సృష్టిస్తున్నారు. నేను గుంటూరు వెళుతున్నాను అంటే మా నియోజకవర్గంలో నుంచి కూడా కొంతమంది నాయకులు నాతో వస్తా అన్నారు. .నేను మా నాయకులు కలిసి గుంటూరులో ప్రవేట్ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత అటు నుండి విజయవాడ వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకొని వద్దామని వెళ్తున్నాం. దానికి నేను జగన్ ని కలవడానికి వెళ్తున్నానని దుష్ప్రచారం చేస్తున్నారు. నా రాజకీయం గురించి నా భవిష్యత్తు గురించి నేను మీడియా సమావేశం పెట్టి చెబుతాను తప్ప అప్పటివరకు ఈ దుష్ప్రచారాలను నమ్మకండని తెలంగాణ సమాజాన్ని కోరుతున్న..

# ఆర్డీవోకు వినతిపత్రం అందజేత



**చౌటుప్పల్.సెప్టెంబర్ 18. ప్రభాత సూర్య:** గొర్రెల మేకలు పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ ఆధ్వర్యంలో గురువారం చౌటుప్పల్ ఆర్డీవో వి. శేఖర్ రెడ్డి కి పలు సమస్యల పై వినతి పత్రంను అందజేశారు.ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ, మండల కార్యదర్శి కొండే శ్రీశైలం లు మాట్లాడుతూ... గొర్రెల నట్టల నివారణ మందులు గత రెండున్నర సంవత్సరాలుగా ఇవ్వడం లేదని దీంతో జీవాల పెంపకం దారులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారని అన్నారు.ప్రతి సంవత్సరం ఇవ్వవలసిన నట్టల మందులు సంవత్సరాలు గడుస్తున్న ఇవ్వకపోవడంతో పెంపకం దారులు ప్రైవేటు మెడికల్ షాపులను ఆశ్రయించి వేలాది రూపాయలతో మందులను కొలుగోలు చేసి తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గొర్రెలకు నట్టల నివారణ మందులు అందించాలని కోరారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని చౌటుప్పల రెవిన్యూ డివిజన్ కేంద్రంలో పశు సమర్ధక శాఖ ఏడి కార్యాలయాన్ని ప్రారంభించాలని, గొర్రెలకు ప్రభుత్వం ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గొర్ల మేకల పెంపకం దారునికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్ల,మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షులు భీమనగొని బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు జెనిగల యాదయ్య, ఐలయ్య, మండల సహాయ కార్యదర్శి గజ్జి పాండు, అడిగే బీరప్ప, జంగయ్య, వెంకటేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి డివిజన్ ప్రగతి నగర్1 లో విద్యుత్ ఉన్నతాధికారుల పర్యటన

**బస్తీ అధ్యక్షులు మాచర్ల విష్ణు వినతి మేరకు అవసరమైన చోట విద్యుత్ స్తంభాల ఏర్పాటు**

**హామీ ఇచ్చిన డిఈ జనప్రియ, ఏడిఈ ప్రసాద్ ఆల్విన్ కాలనీ సెక్షన్ ఏఈ**





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (ప్రభాత సూర్య) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ డివిజన్ పరిధిలో గల ప్రగతి నగర్ 1 లో గల విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఇళ్లను అనుకొని ఉండటం తో ఇటీవల కురిసిన భారీ వర్షాల ఆవల్ల షాక్ సర్క్యూట్ వస్తున్నాయని ప్రగతి నగర్ 1 అధ్యక్షులు మాచర్ల విష్ణు డీఈ ప్రియ, ఏడిఇ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన అధికారులు గురువారం బస్తీ అధ్యక్షులు మాచర్ల విష్ణు తో కలిసి బస్తీలో పర్యటించారు. సమస్యల పై స్పందించిన అధికారులు అతి త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వెంటనే సమస్యను పరిష్కరించ్చే విధంగా చర్యలు తీసుకుంటామని బస్తీ వసులకు హామీ ఇచ్చారు. బస్తీ లో చేపడుతున్న నిర్మాణాలను విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండేటట్టు జాగ్రత్తలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈ పీరు నాయక్, లైన్మెన్ తులసిరాం, ప్రగతి నగర్ జెనరల్ సెక్రటరీ రఘు గౌడ్, క్యాషియర్ శంకర రావు, శ్రీరాములు వెంకటేష్, వాణి, అనిత, రాజేందర్ నాయక్, శివ, బాలరాజు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గడ్డం రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (ప్రభాత సూర్య) :** చేవెళ్ల మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా టిపియుఎస్ రాష్ట్ర కార్యదర్శి, రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు, కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజల బాగోగులు చూసుకుంటూ ఎన్నో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులు రంజిత్ రెడ్డి అని అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపియుఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

**స్కూల్ పిల్లలకి భోజన ప్లేట్స్, నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ**



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 18( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల లింగంవారి గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం విద్యార్థిని విద్యార్థులకు ఎస్ సేవ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో ఫౌండేషన్ ఫౌండర్ ఎం ఏ బైగ్,శ్రీనివాస్ చేతులు పిల్లలకు భోజనం ప్లేట్స్,నోట్ బుక్స్, పెన్నులు పెన్సిల్లు, ఎరేజర్లు, ఆట వస్తువులు, డిక్షనరీ తదితర సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ మాతృభాష మమకారం మర్చిపోకుండా దానికి తోడు ఇంగ్లీష్ కూడా అనార్గళంగా నేర్చుకోండి పై చదువులకు వెళ్లాలన్న కమ్యూనికేషన్ స్కిల్స్ పెరగాలన్న ఉద్యోగ రీత్యా కూడా ఎంతో అవసరం ఎందుకంటే రేపటి తరానికి ఇంగ్లీషు అనేది జీవితంతో ముడిపడి ఉంది అందుకే మేము ఇచ్చిన స్టేషనరీ సామాగ్రి ఉపయోగించుకుంటూ చక్కగా చదువుకోవాలని స్టేషనరీ పరంగా ఏ అవసరం ఉన్నా అందిస్తామని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి మాట్లాడుతూ మా స్కూల్ పిల్లలకి చదువుకు అవసరమైన స్టేషనరీ సామాగ్రి ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉన్న మా స్కూల్ పిల్లలకి అవసరమైన మెటీరియల్ అందించినందుకు చాలా సంతోషం అన్నారు.సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు బాలకృష్ణ కత్తుల మాట్లాడుతూ ఉన్న ఊరిని కన్నతల్లిని ఎప్పటికీ మర్చిపోవద్దు అందులో భాగంగా నా వంతు మాట సహాయంగా మన స్కూల్ పిల్లలకి ఎప్పటికీ అందుబాటులో ఉంటానని బాగా చదువుకొని రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శశికళ, సూపర్వైజర్ నిర్మల, కత్తుల నరసింహ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## నల్లగొండ లో అరేబియన్ మండి ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం



**నల్గొండ సెప్టెంబర్ 18 ప్రభాత సూర్య** నల్లగొండలో సరికొత్త హంగులతో ప్రత్యేకమైన హైదరాబాది రుచులతో నల్లగొండ హైదరాబాద్ రోడ్డు, వీటి కాలనీలో రామరాజ్ షాపింగ్ ప్రక్కన ప్రారంభించబడిన అరేబియన్ మండి ఫ్యామిలీ రెస్టారెంట్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి హైదరాబాద్ లో దొరికే మండి కి ఇక్కడి మండి కి ఎలాంటి తేడా ఉండదు అని తేల్చి చెప్పిన హొటల్ యాజమాన్యం మెనూ లోని రుచులను ఆస్వాదించిన నల్లగొండ వాసులు మస్తు ఉంది అని కితాబు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఇబ్రహీం, యాజమాన్యం మొహమ్మద్ ఇలియాస్ పాషా, నదీమ్, ముజీబ్,ముజ్జు అఖిల్,సఫియన్,ఏమద్, అమ్మర్ సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి.....




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** సేవా పక్షంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ యాదవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ను గురువారం నాడు సేవా పక్షంలో భాగంగా మియాపూర్ డివిజన్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ వద్ద మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావు , రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి , రంగారెడ్డి జిల్ల బీజేపీ ఉపాధ్యక్షులు గంగల రాధ కృష్ణ యాదవ్ ,కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు అరవింద్ చక్రవర్తి , బీజేపీ సీనియర్ నాయకులు రాజు ,బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు గుమ్మడి సాయి సుకుమార్ పటేల్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ,బీజేపీ హాఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్,సీనియర్ నాయకులు, మోహిత్ దుత్త, సంతోష్, మాణిక్ దత్త, రాహుల్, సురేష్, ప్రశాంత్, శ్రీకాంత్, అనిల్ కుమార్ పటేల్, ధ్రువ, మహిళా మోర్చా నాయకురాలు వినీత సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ

**అర్హులకు రూ.1,47,500 వేల ముఖ్యమంత్రి సహాయనిది అందచేసిన బండి రమేష్**




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (ప్రభాత సూర్య) :** పేద ప్రజలకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ డివిజన్ కి చెందిన షేక్ తోఫిక్ కి భార్య బేబీ ఆఫ్ జాస్మిన్ రూ. 60,000 వేలు, కెపిహెచ్బి డివిజన్ కి చెందిన జంకడం నవీన్ కుమార్ డిఎన్ఏ టీవీ తండ్రి జె నర్సింగరావు రూ. 60,000 వేలు, ఓల్డ్ బోయిన్పల్లి కి చెందిన కొలిపార శ్రీనివాస కిషోర్ తండ్రి కె వెంకటేశ్వర్లు 27,500 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరైనవి. కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 1,47,500/- రూపాయలు మంజురు అయ్యాయి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, నవాబ్, బాకీ, నర్సింగ్ రావు, మధు, నయీమ్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పలు వార్డులలో పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్

**చౌటుప్పల్. సెప్టెంబర్ 18. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పలువార్డులలో గురువారం మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి సందర్శించి పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. 18,వ వార్డులో పైలాన్ పార్క్ నీ సందర్శించి పార్కులో తిరుగుతూ యోగ పరికరాలను పరిశీలించారు. ఆహ్లాదకరమైన వాతావరణం తలపించే విధంగా మొక్కలు పెంచాలని కమిషనర్ వర్కర్లను ఆదేశించారు. పిచ్చి మొక్కలు తొలగించి పార్క్ ను పరిశుభ్రతతో ఉంచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం 19,వ వార్డులో ఊర చెరువు కట్టపై పూల మొక్కలు నాటే పనులను పర్యవేక్షించారు. చెరువు చుట్టూరా ఆహ్లాదభరితంగా పచ్చని చెట్లు పెంచాలని అన్నారు. 13,వ వార్డులో వెంకటరమణ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు సందర్శించి డ్రైనేజీ, రోడ్డు



మరమ్మతులు చేపట్టుటకై సంబంధించిన అధికారులతో మాట్లాడారు. కాలనీ పరిశుభ్రత గురించి శానిటేషన్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడారు. కాలనీ వాసులతో వార్డు సమస్యల పై వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కుమార్, రాఘవ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,ఈఈ రేణు కుమార్, కాలనీ ప్రజలు స్వామి,నందగిరి పరమేశ్, మహేష్,



షేక్ జానిమియ పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకలలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్....

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి మండల రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్ కరెస్పాండెంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బీహెచ్ఈఎల్ అంబేద్కర్ స్టేడియంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఈ నవరాత్రి ఉత్సవం 40 పాఠశాలల నుండి 2000 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు అని అన్నారు. అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి తెలంగాణ ఆచార సంస్కృతిని ప్రతిబింబించేలా ఆనందంగా ఆడిపాడి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఈ వేడుకలలో భాగంగా బతుకమ్మ వేడుకలను అత్యంత ప్రాధాన్యతగా తెలంగాణ రాష్ట్రంలో ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించుకుంటారని అందరికీ అమ్మవారి కృప ఉండేలా కోరుకున్నట్లుగా తెలియజేశారు. విద్యార్థులతో బతుకమ్మ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ అధ్యక్షులు ఏఆర్ పవన్ కుమార్,



కార్యదర్శి పి త్రిమూర్తులు, ఖజాంచి, శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ శ్రీమతి సత్యవాణి గారు, ట్రాస్మా అధ్యక్షులు శ్రీ ఎస్ ఎన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ డాక్టర్ కే అనిల్ కుమార్, సీనియర్ కరస్పాండెంట్స్ లయన్ బి వెంకటేశ్వరరావు, నరేంద్రబాబు, ఎస్ ఎన్ రావు, విజయ్, సలీం, రోజి, ప్రదుమ్న, సురేష్, కమలేష్, రత్నకుమారి, రవీందర్, శైలజ, జితేందర్, సుష్మిత, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాలు విడుదల



**చౌటుప్పల్.సెప్టెంబర్ 18. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మండలం,దండు మల్కాపూర్ గ్రామ బస్టాండ్ ఆవరణలో నిర్వహించే దేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ నవదుర్గ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి గురువారం దేవాలయంలో కరపత్ర ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఈనెల 22 నుంచి దేవి శరన్నవరోత్రోత్సవాలు ప్రారంభమై అక్టోబర్ రెండు వరకు కొనసాగుతాయన్నారు. అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. వైభవంగా జరిగే అమ్మవారి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీ పెద్ది శ్రీధర్ శర్మ ,కరపత్రాల దాతలు బుర్ర శివ కుమార్ గౌడ్,పక్కిరు ప్రభాకర్ రెడ్డి,కమిటీ సభ్యులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్,భారత సురేందర్ రెడ్డి, ఏర్పుల ప్రసాద్,పక్కిరు వంశీదర్ రెడ్డి, దౌడి లింగస్వామి,సోమ రాఘవేందర్ రెడ్డి,ఎల్లంకి శివ,చందుపట్ల సాయి నేత,మండోలోజ్ మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అవార్డు అందుకున్న డి.మంజుశ్రీ



**చౌటుప్పల్. సెప్టెంబర్ 18.ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లాలో గత నెల 16వ తేదీ జరిగినటువంటి జిల్లా స్థాయి టి ఎల్ ఎం మేళాలో చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల నుండి ఉపాధ్యాయురాలు డి. మంజుశ్రీ తయారుచేసిన పరిసరాల విజ్ఞాన విభాగంలో "చెట్లు మరియు మొక్కల ఉపయోగాలు" అనే టి ఎల్ ఎం గాను జిల్లా స్థాయి అవార్డు కు ఎంపికయ్యారు . జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ చేతులమీదుగా అవార్డును ఉపాధ్యాయురాలు డి మంజుశ్రీ కి అందజేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బల్ల బాలరాజు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఇట్టి టి ఎల్ ఎం ను ను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో జై కేసారం ప్రధానోపాధ్యాయులు జే శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ...



**మియాపూర్ ప్రభాత సూర్య :** మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ఉపాధ్యాయుల దినోత్సవం ను పురస్కరించుకుని జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎమ్ఈఓ వెంకటయ్య , కార్పొరేటర్ శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ , మరియు శేరిలింగంపల్లి మండల ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి పాల్గొన్న జ్యోతి ప్రజ్వలన చేసి , ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, గురుపూజోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి లోని ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం చాలా సంతోషంగా ఉంది అని,నవ సమాజ నిర్దేశకులు గురువులను సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు గాంధీ తెలియచేసారు. తల్లిదండ్రుల తర్వాత మనం ఎక్కువగా నేర్చుకునేది గురువుల నుండి అని, మన జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేసి గురువులు సమాజ నిర్మాణానికి శిల్పులని అన్నారు. మీ ప్రేరణాత్మక సేవ దృక్పథం ప్రజల పట్ల చూపుతున్న కృతనిశ్చయం, గురువుల త్యాగమయమైన ఆత్మను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురుపూజోత్సవం రోజున ప్రతి గురువుకి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పీఏసీ చైర్మన్ గాంధీ ఈ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థిగా దేదీప్య

హర్షం వ్యక్తం చేసిన కాకతీయ స్కూల్ డైరెక్టర్ తిరుపతి రావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (ప్రభాత సూర్య) :** ప్రతి సంవత్సరం భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థి పురస్కారంలో భాగంగా ఈ సంవత్సరం కూకట్ పల్లి డివిజన్ లోని దీనబంధు కాలనీలో గల కాకతీయ హై స్కూల్ నుండి పదవతరగతి అభ్యసిస్తున్న డి. దేదీప్య ను ఉత్తమ విద్యార్థినిగా నిర్ణయించి అవార్డు ప్రధానం చేశారు. అనంతరం కాకతీయ స్కూల్ డైరెక్టర్ తిరుపతి రావు మాట్లాడుతూ విద్యార్థిని దేదీప్య ఎంతో శ్రద్ధతో చదివి ఉత్తమ విద్యార్థిగా ఎంపికవ్వడం తనకు ఎంతో ఆనందంగా ఉందంటూ ఇలానే మన స్కూల్ ప్రతీ విద్యార్థి శ్రద్ధతో చదివి ఎంతో ఉన్నతస్థాయికి ఎదిగి తల్లితండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి మంచిపేరు తేవాలంటూ ఇలాంటి పురస్కారాలు మరెన్నో సాధించాలని అన్నారు. విద్యార్థిని అమ్మ ( నాగమణి ) మాట్లాడుతూ వారి కుమార్తె దేదీప్య కు ఉత్తమ విద్యార్థి అవార్డు రావడం ఎంతో గర్వకారణంగా ఉందని తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కాకతీయ హై స్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. ఎస్.యెన్. మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ పరమేశ్వరి, స్కూల్ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు విజయలక్ష్మి, మేరీ, ఆనంద్, మద్దిలేటి, సింధూర్ ప్రభానంద్, ఆఫీస్ స్టాఫ్, కవిత, దుర్గ భవాని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం రాజు పుట్టినరోజు వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (ప్రభాత సూర్య) :** కాంగ్రెస్ పార్టీ నాయకుడు గంధం రాజు పుట్టినరోజు వేడుకలు గురువారం కెపిహెచ్బి కాలనీ సెవెంత్ పేస్ పెద్దమ్మ ఆలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేకు కట్ చేసి గంధం రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవలు అందించడం ద్వారా పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరిసతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలయోగి మాణిక్యేశ్వరీ

ఆశ్రమం కాదు సొసైటీ– ఈశ్వరి మాత పిఠాధిపతి



**నల్గొండ సెప్టెంబర్ 18 ప్రభాత సూర్య** శ్రీశ్రీశ్రీ జగద్గురు బాలయోగి మాణిక్యేశ్వరీ సొసైటీ నల్గొండ పట్టణం గంధ వారి గూడెంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దోమలపల్లి ఈశ్వరి మాత బాలయోగి మాణిక్యేశ్వరి పిఠాధిపతి మాట్లాడారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం దోమలపల్లి లక్ష్మీ నరసింహ వారసత్వం అయిన వారి కూతురు దోమలపల్లి ఈశ్వరి మాతకు పిఠాధిపతిగా కేటాయించడం జరిగింది. మాపై, మరియు సొసైటీ పై గంగాధర చారి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తమని ఒకవేళ సొసైటీ కి సంబంధించిన నీ దగ్గర సాక్షాలు ఉంటే నిరూపించుకోవాలి. అవాస్తవాలు మాట్లాడితే నిజం గెలవదని హితువు పలికారు. అంతేగాని ఆలయంలో ఒక భక్తుడు గా ఉండాలని అనుకుంటే ఉండొచ్చు అంతేకానీ లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని తెలిపారు. జగద్గురు బాలయోగి మాణికేశ్వరి మాత సొసైటీ పై సర్వహక్కులు దోమలపల్లి లక్ష్మీనరసింహ వారి కుటుంబానికే చెందుతాయని విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రన్ దిర్ మహారాజ్, రాజకుమార్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలలో బాలింగ్ గౌతమ్ గౌడ్..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మాజీ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా హఫిజ్ పెట్ 109 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం రంజిత్ రెడ్డి నివాసంలో వారిచే కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి భారీ గజమాల వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్ గౌడ్, సయ్యద్ సాదిక్, రాము, డోనాల్డ్, మల్లేష్ గౌడ్, సంజయ్ గౌడ్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

–అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి


–జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి )** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి పథకాల పైన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు యువతకు రాజీవ్ యువ వికాసం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు హామీ ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో పథకాల అమలు జరుగుతున్నప్పటికీ అర్హులను గుర్తించడంలో అలసత్వం వహిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం అమలైనప్పటికీ కింది స్థాయిలో గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు అర్హులను గుర్తించడంలో విఫలమయ్యారు. ఇంకా గ్రామాలలో క్రింది స్థాయి వర్గాల ప్రజలు కనీసం ఉండటానికి కూడా ఇల్లు లేనటువంటి వాళ్ళు చాలామంది ఉన్నారు వాళ్ళని గుర్తించటానికి గ్రామ అధికారులకి హక్కులు కల్పించాలి. తక్షణమే ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి పేదలైన నిరుపేదలకు తమ ఇంటి కలలను నిజం చేసుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు హామీ ఇచ్చినట్టుగానే త్వరితగతిన 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ గుర్తింపు కార్డు ఇచ్చి తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు 10 లక్షల వరకు హెల్త్ కార్డ్స్ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు వీలైనంత త్వరగా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిప్పర్తి రామాచారి టీజేఎస్ పార్టీ నగర నాయకులు దేవళ్ళ నాగేశ్వరరావు టీజేఎస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు ఆరంపుల లక్ష్మణరావు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# బోల్డ్ షోటో షూట్‌తో పిచ్చెక్కిస్తున్న దిశా పటాని




# బడ్జెట్ విషయంలో ఎన్నో కష్టాలు పడ్డాను

తమిళ నటుడు విజయ్ ఆంటోని "భద్రకాళి' సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. రీసెంట్‌గా మార్గాన్ సినిమాతో మెప్పించిన ఆయన మరోసారి సత్తా చాటేందుకు బలమైన కథతో రానున్నారు. 'అరువి' ఫేమ్ అరుణ్ ప్రభు దర్శకత్వంలో విజయ్ ఆంటోని హీరోగా, తృప్తి రవీంద్ర, రియా హీరోయిన్లుగా నటించిన చిత్రం 'భద్రకాళి'. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోని సమర్పణలో రామాంజనేయులు జవ్వాజీ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 19న రిలీజ్ కానుంది. తెలుగులో సురేశ్‌బాబు విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో పలు విషయాలను విజయ్ ఆంటోని పంచుకున్నారు. 25వ సినిమాగా భ్రదకాళి రానుంది. నంబర్ మాత్రమే మారింది. కానీ, నేను ప్రతి సినిమాకు ఒకే విధంగా పనిచేశాను. అయితే, ఈ సినిమాకు నిర్మాతకు నా కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో నిర్మించాను. ఈ క్రమంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాను. ఒక నిర్మాతగా ఈ మూవీ కోసం చాలా ఇబ్బందులు పడ్డాను. నా వెనకాల ఎవ్వరూ లేరు. ప్రతి రూపాయి నేను మాత్రమే ఖర్చు పెట్టాలి. సుమారు 15 నెలల పాటు ఎంతగానో శ్రమించాను. సినిమా విడుదలకు సంబంధించిన వ్యాపార లావాదేవీలు, వడ్డీలు వంటి విషయాలను చూసుకునే క్రమంలో కొన్ని ఒత్తిళ్లు వచ్చాయి. కానీ, వాటిని అధిగమించి సినిమా కోసం పనిచేశాను. అయితే నిర్మాత సురేశ్‌బాబుతో మంచి స్నేహం ఉంది. మార్గన్ మూవీని తెలుగులో ఆయనే విడుదల చేశారు. మరోసారి వారితో కలిసి ప్రయాణం చేస్తున్నాను. సుమారు 300కు పైగా థియేటర్స్‌లో భద్రకాళి విడుదల చేస్తున్నారు. అని ఆయన అన్నారు.


# పవన్ కల్యాణ్ ఓజీ.. ట్రైలర్ రిలీజ్ ఎప్పుడంటే?

పవన్ కల్యాణ్ హీరోగా వస్తోన్న తాజా చిత్రం ఓజీ. ఈ మూవీకి సుజిత్ దర్శకత్వం వహించారు. ముంబై బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కించిన ఈ చిత్రం థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయిపోయింది. ఈ నేపథ్యంలోనే మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్‌ను రివీల్ చేశారు. ఓజీ ట్రైలర్‌ను సెప్టెంబర్ 21న ఉదయం 10 గంటల 8 నిమిషాలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఓజీ పోస్టర్‌ను ట్విటర్‌లో పోస్ట్ చేశారు. కాగా 1980–90లో ముంబై బ్యాక్ డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో ఈ మూవీని తెరకెక్కించారు. ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా కనిపించనుంది. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్ పాత్రలో నటించారు. ఈ సినిమాను డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో డీవీవీ దానయ్య నిర్మిచారు. ఈ చిత్రానికి ఎస్ఎస్ తమన్ సంగీతమందించారు.

భారీగా టికెట్ ధరల పెంపు..

పవన్ కళ్యాణ్ హీరోగా వస్తోన్న ఓజీ సినిమా టికెట్ ధరలను భారీగా పెంచేశారు. ఏపీలో ఏకంగా బెనిఫిట్ షో టికెట్ ధరలను రూ.1000 రూపాయలు వసూలు చేసుకునేందుకు అనుమతులిచ్చారు. అర్ధరాత్రి ఒంటిగంటకు బెనిఫిట్ షోలు ప్రదర్శించుకోవచ్చని ఆదేశాలు జారీ చేశారు. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒక్కో టికెట్‌పై రూ.125 పెంచుకునేందుకు వెసులుబాటు కల్పించారు. మల్టీప్లెక్స్‌ల్లో ఒక్కో టికెట్‌పై రూ.150 పెంపునకు అనుమతులు జారీ చేశారు. సినిమా రిలీజైన రోజు నుంచి పది రోజుల పాటు ఈ టికెట్ ధరలను పెంచుకోవచ్చని ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. గతంలో లేని బెనిఫిట్ షోలకు ఇప్పుడు అనుమతులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. పవన్ కల్యాణ్ సినిమా కావడంతోనే బెనిఫిట్ షోలకు పర్మిషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది.




# ఉపేంద్రకి బర్త్‌డే విషెస్ తెలిపిన 'ఆంధ్రా కింగ్ తాలూకా' టీమ్

యువ కథానాయకుడు రామ్ పోతినేని హీరోగా మహేశ్‌బాబు.పి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఆంధ్రా కింగ్ తాలూకా' ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది. భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటిస్తుంది. అయితే ఈ సినిమాలో కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ముఖ్యపాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. నేడు ఆయన బర్త్‌డే సందర్భంగా ఉపేంద్రకి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. 'ఆంధ్రా కింగ్ తాలూకా' నుంచి కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో ఉపేంద్ర తన నిజ జీవితానికి తగ్గట్టే సూపర్‌స్టార్‌గా, ఆంధ్ర కింగ్ సూర్యకుమార్ పాత్రలో నటిస్తున్నారు. ఆయన అభిమానిగా రామ్ పోతినేని కనిపించనున్నారు. రావు రమేశ్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేశ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తుండగా.. వివేక్ %-% మెర్విన్ సంయుక్తంగా సంగీతం అందిస్తున్నారు.

# 'కల్కి 2' నుంచి తప్పుకున్న దీపికా పదుకొనే.. అధికారికంగా ప్రకటించిన చిత్రబృందం



టాలీవుడ్ నుంచి రాబోయే ప్రెస్టిజీయస్ ప్రాజెక్టులలో కల్కి 2 ఒకటి. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం కల్కి సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది. ప్రభాస్ ఈ చిత్రంలో కథానాయకుడిగా నటించగా.. దీపికా పదుకొనే, దిశా పటాని కథానాయికలుగా నటించారు. కమల్ హాసన్ విలన్‌గా నటించగా.. అమితాబ్ బచ్చన్, దుల్కర్ సల్మాన్, శోభన తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. వైజయంతీ మూవీస్ బ్యానర్ ఈ సినిమాను నిర్మించింది. అయితే ఈ సినిమాకు పార్ట్ 2 త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక షాకింగ్ న్యూస్‌ను చిత్రబృందం వెల్లడించింది. ఈ ప్రాజెక్ట్ నుంచి బాలీవుడ్ నటి దీపికా పదుకొనే తప్పుకున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించింది. కల్కి 2 సినిమాలో దీపికా పదుకొనే భాగం అవ్వట్లేదని అధికారికంగా ప్రకటిస్తున్నాం. చాలా విషయాల్లో పరిశీలించిన తర్వాత తమ పార్ట్‌నర్‌షిప్ నుంచి విడిపోవాలని నిర్ణయించుకున్నాం. పార్ట్1 సినిమా చేయడానికి చాలా దూరం ప్రయాణించినప్పటికీ మా మధ్య భాగస్వామ్యం కుదరలేదు. కల్కి వంటి సినిమాలకు నిబద్ధత చాలా అవసరం. ఆమె భవిష్యత్‌లో మరెన్నో సినిమాలు చేయాలని మేము శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అంటూ వైజయంతీ మూవీస్ రాసుకొచ్చింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.